ప్రజాశక్తి

గురువారం 8 డిసెంబర్ 2022   8 పేజీలు



గుంటూరు



పల్నాడు

రైతు చేతికి దిగుబడి వచ్చాక

దిగిపోయిన ధర

- ఎగుమతులు లేనందువల్లేనంటున్న వ్యాపారులు
- రాయలసీమ నుంచి కొత్త సరుకు ఆగమనం
- మిర్చి యార్డులో మందగమనంగా విక్రయాలు



ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

గుంటూరు మిర్చి యార్డుకు మూడ్రోజులుగా కొత్త పంట రావడం ప్రారంభమైంది. ఒకవైపు కొత్త పంట మార్కెట్‌లోకి రావడం, మరోవైపు ఆర్థిక మందగమనం నేపథ్యంలో ఇతర దేశాలకు ఎగుమతులు నిలిచిపోవడంతో క్రమంగా ధరలు తగ్గుతున్నాయి. రెండు నెలల క్రితం ఉన్న ధరలు వారం రోజులుగా తగ్గుముఖం పట్టాయి. అక్టోబరులో స్పెషల్ వెరైటీలన్నీ క్వింటాళ్‌కు కనిష్ట ధర రూ.15 వేలు, గరిష్ట ధర రూ.35 వేలకు పైగా పలకగా ప్రస్తుతం కనిష్ట ధర రూ.10 వేలు, గరిష్ట ధర రూ.25 వేలకు తగ్గింది.

గుంటూరు మిర్చి యార్డుకు కొత్త సరుకు ఐదారు వేల బస్తాల వరకు వస్తుండగా కోల్డ్ స్టోరేజిల్లో ఉన్న పాత సరుకు 15-20 వేల బస్తాల వరకు వస్తున్నాయి. మూడ్రోజులుగా యార్డుకు 20-25 వేల బస్తాల వరకు వస్తున్నట్టు అధికారులు తెలిపారు. బుధవారం నాన్ ఎసి కామన్ వెరైటీ 334రకం కనిష్ట ధర రూ.10 వేలు కాగా గరిష్ట ధర రూ.25,500 పలికింది. నంబరు-5 కనిష్ట ధర రూ.20 వేలు, గరిష్ట ధర రూ.21 వేలు, 273 రకం కనిష్ట ధర రూ.10,500, గరిష్ట ధర రూ.23 వేలు, 341 రకం కనిష్ట ధర రూ.10,500, గరిష్ట ధర రూ.27 వేలు ఉంది. సగటు ధర రూ.9500 కనిష్ట కాగా గరిష్ట ధర రూ.27 వేలుగా అధికారులు తెలిపారు.

స్పెషల్ వెరైటీల్లో కనిష్ట సగటు ధర రూ.10 వేలు, గరిష్ట ధర రూ.25 వేలుగా చూపారు. ఎసి వెరైటీల్లో సగటు ధర కనిష్టం రూ.13,500 కాగా గరిష్ట ధర రూ. 25 వేలుగా ఉంది. ఎసి

▶ 2లో



షాట్‌పుట్ విసురుతున్న పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్

8 లో

వికలాంగుల అభ్యున్నతికి నెలలో ఒక రోజు

ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవంలో పల్నాడు జిల్లా కలెక్టర్



మోడల్ పేపర్లు ఆవిష్కరిస్తున్న కెఎస్ లక్ష్మణరావు, ఎన్.వెంకటేశ్వర్లు

2 లో

ఎస్‌ఎస్‌సి మోడల్ పేపర్లు ఆవిష్కరణ

ఇంజెక్షన్ వికటించి వలస కూలీ మృతి

ప్రజాశక్తి - వినుకొండ

కాలిన కాలుకు వైద్యం కోసం వెళ్తే ఆర్‌ఎంపి ఇచ్చిన ఇంజెక్షన్ వికటించి వలస కూలీ అయిన యువకుడు మృతి చెందాడు. వినుకొండలో బుధవారం చోటుచేసుకున్న ఘటనపై మృతుని కుటుంబీకుల వివరాల ప్రకారం.. పిడుగురాళ్ల పట్టణానికి చెందిన బత్తుల శాంతరాజు (22) బంధువులతో కలిసి కూలీ పనుల నిమిత్తం బొల్లాపల్లి మండలం రేమిడిచర్లకు వచ్చి ఉంటున్నాడు. మంగళవారం రాత్రి ద్విచక్ర వాహనంపై ప్రయాణించే సందర్భంలో సైలెన్సర్ తగిలి శాంతరాజు కాలికి తీవ్ర గాయమైంది. దానికి వైద్యం కోసమని బుధవారం ఉదయం స్థానిక ఆర్‌ఎంపి అయిన సాయి వద్దకు శాంతరాజు వెళ్లాడు. ఓ ఇంజెక్షన్ ఇవ్వగానే కొద్దిసేపటికే శాంతరాజు అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు. ఇది తెలిసిన శాంతరాజు బంధువుల అక్కడికి చేరుకోగా బంధువులు, ఆర్‌ఎంపి కలిసి శాంతరాజును వినుకొండలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తీసుకెళ్లారు. అయితే అప్పటికే శాంతరాజు మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఇది తెలిసిన వెంటనే శాంతరాజు అక్కడి నుండి పరారయ్యాడు. మృతుని కుటుంబీకుల ఫిర్యాదు మేరకు బండ్లమోటు పోలీసులు కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వినుకొండ ప్రభుత్వాస్పత్రికి తరలించారు.



ఆస్పత్రి నుండి శాంతరాజు మృతదేహాన్ని తీసుకొస్తున్న బంధువులు

గంజాయి విక్రయం కేసులో ఒకరు అరెస్టు

ప్రజాశక్తి - ముప్పాళ్ల

గంజాయిని నిల్వ చేసి విక్రయిస్తున్న కేసులో పరారీలో ఉన్న ఎ3 ముద్దాయి ఆర్లి దుర్గాప్రసాద్‌ను అరెస్టు చేసినట్లు సత్తెనపల్లి రూరల్ సిఐ ఆర్.ఉమేష్, ఎస్ఐ పట్టాభిరామయ్య బుధవారం తెలిపారు. నిందితుని సొంతూరు అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలం రత్నంపేట అని, ముప్పాళ్ల మండలంలోని తొండపి గ్రామ మండపాల సెంటర్ వద్ద అరెస్టు చేశామని తెలిపారు. నిందితుణ్ణి కోర్టులో హాజరుపర్చాగా రిమాండ్ విధించినట్లు చెప్పారు.

ప్రాణానికి హాని చేస్తున్న పని

దక్షిణ భారతదేశంలోనే లైమ్‌సిటీగా పేరొందిన పిడుగురాళ్ల పట్టణం నేడు విషవాయువులకు నిలయమై కార్మికుల ప్రాణాలను పీల్చేస్తోంది. వీటిల్లో పని చేస్తున్న వారు కాలుష్య ధాటికి ప్రాణాలు కోల్పోతున్నా, పని సందర్భంలో వికలాంగులుగా మారుతున్నా యాజమాన్యం లక్ష్య పెట్టడం లేదు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవడం అటుంచి కార్మికులకు రక్షణ పరికరాలైనా సమకూర్చడం లేదు. వీటన్నింటినీ పర్య వేక్షిస్తూ కార్మికుల భద్రతకు హామీగా నిలవాల్సిన కార్మిక శాఖ సైతం తన విధులనే పూర్తిగా విస్మరించినట్లు తేటతెల్లమవుతోంది.



సున్నపు బట్టీ

సున్నపు భట్టీల్లో ఉపయోగిస్తున్న పెట్రో బొగ్గును చూపుతున్న కార్మికుడు



- భద్రత లేని బట్టీ కార్మికుల బతుకులు
- పెట్రో బొగ్గు వినియోగంతో విషపు వాయువుల వద్ద పని
- తరచూ ప్రమాదాల బారిన పడి మృత్యువాత
- తనిఖీలైనా చేయని కార్మిక శాఖ

2 లో

బీసీలపై దౌర్జన్యాన్ని సహించం

ప్రజాశక్తి -దుగ్గిరాల

పార్టీలకు అతీతంగా ప్రముఖ పారిశ్రామిక వేత్త రామ చంద్ర యాదవ్ కు అండగా ఉంటామని తెలుగుదేశం పార్టీ మండల కార్యదర్శి తాళ్ల అశోక్ అన్నారు. స్థానిక పార్టీ కార్యా లయంలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పుంగనూరు మండలంలో ప్రముఖ పారి శ్రామిక వేత్త రామచంద్ర యాదవ్ ఇంటిపై జరిగిన విధ్వం సాన్ని ఖండించారు. మంత్రి పెద్దిరెడ్డిని మంత్రివర్గం నుండి తొలగించాలని కోరారు. వైసీపీ ప్రభుత్వంలో బీసీలపై దౌర్జన్యాలు పెరిగాయని ఆరోపించారు. సమావేశంలో సీనియర్ నాయకుడు పసుపులేటి రవి యాదవ్ పాల్గొన్నారు.



కాపునాడు అధ్యక్షులుగా సురేష్

ప్రజాశక్తి - తుళ్లూరు : తుళ్లూరు మండల కాపునాడు అధ్యక్షులుగా ఐనవోలుకు చెందిన పాలకాయల సురేష్‌ను నియమించారు. బుధవారం జరిగిన సమావేశంలో సురేష్‌తో పాటు ఐనవోలు కాపునాడు గ్రామ అధ్యక్షులుగా అడపాల హరిబాబును నియమించినట్లు నియోజక వర్గ కాపునాడు అధ్యక్షులు దాసరి రంగారావు తెలిపారు. ఈ సంధర్భంగా సురేష్, హరిబాబును శాలువాలతో సత్కరించారు.



పత్రికా రంగాన్ని శాసిస్తున్న కార్పొరేట్ సంస్థలు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

నేడు స్వీయ ప్రయోజనాల కోసం కార్పొరేట్ సంస్థలు పత్రికా రంగాన్ని శాసిస్తున్నాయని సాక్షి దినపత్రిక అసిస్టెంట్ ఎడిటర్ డాక్టర్ రెంటాల జయదేవ్ పేర్కొన్నారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ జర్నలిజం విభాగం ఆధ్వర్యంలో 'సంపాదకీయ ప్రాముఖ్యత- ప్రజాదరణ' అనే అంశంపై జర్న లిజం విద్యార్థులతో బుధవారం ఆయన మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ ఎమర్జెన్సీ కాలంలో 1970లో రామ్‌నాథ్ గోయెంక వంటి సంపాదకులు ఎమర్జెన్సీ కాలంలో ప్రభు త్వానికి వ్యతిరేకంగా సంపాదకీయాలు రాసి ప్రజల పక్షాన నిలబడ్డారని చెప్పారు. ప్రస్తుత పత్రికలు భావజాలం మీద కాకుండా ప్రజారంజకంగా రాస్తున్నాయని, దీనికి కారణం కార్పొరేట్ సంస్థల స్వీయ ప్రయోజనాలేనని అన్నారు. సం పాదకీయాలు ప్రజల పక్షాన, మంచివైపు ఉన్నట్లయితే ఎప్పుడూ ప్రాముఖ్యత కలిగి ఉంటాయన్నారు. విద్యార్థులు సామాజిక మాధ్యమాలు, ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియావంటి వాటిలో ప్రతిభ కలిగి ఉండాలన్నారు. భవిష్యత్తులో విలు వలతో కూడిన వార్తలు, సంపాదకీయాలు రావాలని ఆకాం క్షించారు. కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ జి అనిత, అధ్యాపకులు డాక్టర్ మధుబాబు డాక్టర్ జ్యోతిర్మయి డాక్టర్ మాణిక్యరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్ఎస్‌సి మోడల్ పేపర్లు ఆవిష్కరణ

ప్రజాశక్తి-గుంటూరు

పదోతరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలకు ఉపయోగపడే ఎస్ఎస్‌సి మోడల్ పేపర్స్‌ను ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు బుధవారం ఆవిష్కరించారు. స్థానిక బ్రాడీపేటలోని యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ మార్చిలో జరిగే పబ్లిక్ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థుల కోసం అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో రూపొందించిన మోడల్ పేపర్లు అందుబాటులోకి తేవడం అభినందనీయమన్నారు. ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పదేళ్లుగా యుటిఎఫ్ రూపొందిస్తున్న ఎస్ఎస్‌సి మోడల్ పేపర్లు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.కళాధర్ మాట్లాడుతూ మోడల్ పేపర్లు కావాల్సిన వారు బ్రాడీపేట 2/6లోని యుటిఎఫ్ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకూ సంప్రదించొచ్చని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బి.ఆదిలక్ష్మి, రాష్ట్ర ప్రచురణల కమిటీ ఛైర్మన్ ఎం.హనుమంతరావు, జిల్లా సహాధ్యక్షులు జి.వెంకటేశ్వర్లు, ఎఎల్ శివపార్వతి, జిల్లా కార్యదర్శులు సిహెచ్ ఆదినారాయణ, ఎం.గురుబ్రహ్మం, కె.రంగారావు పాల్గొన్నారు.

ప్రాణానికి హాని చేస్తున్న పని

ప్రజాశక్తి - పిడుగురాళ్ల

పిడుగురాళ్ల పట్టణంలో 300లకు పైగా సున్నపు బట్టీలున్నాయి. అయితే ఇందులో కొన్ని ఆగిపోగా వంద వరకు ఇప్పటికీ నడుస్తున్నాయి. ఉదయం 10 మంది, సాయంత్రం 10 మంది చొప్పున ఒక్కో బట్టీకి 20 మంది కార్మికుల వరకు పని చేస్తుంటారు. ఈ లెక్కన సున్నపు బట్టీల్లో పని చేసే వారి సంఖ్య 2 వేల వరకూ ఉంటుంది. ఏళ్ల తరబడి ఈ బట్టీల్లో పని చేసే కార్మికులతోనే పట్టనంలోని పట్టణంలో లెనిన్‌నగర్, ఆదర్శనగర్, ఇందిరమ్మ కాలనీ, చంద్రపాలెం తరితర ప్రాంతాలు ఏర్పాట య్యాయి. తెల్లవారుజామున రెండు మూడు గంటలకు కార్మికుల పని మొదలవుతుంది. క్వారీల నుండి సున్నపు రాయిని తెచ్చి బట్టీల్లో వేస్తారు. అనంతరం దాన్ని కాల్చి బయటకు తెస్తారు. అలా తెచ్చిన రాయిని సున్నంగా ఇతర ప్రాంతాలకు తరలిస్తారు. రాయిని కాల్చడానికి గతంలో సింగరేణి బొగ్గు, కలకత్తా నుండి జరియా బొగ్గు, కట్టె బొగ్గు వంటివి ఉపయోగించే వారు. కాల క్రమంలో ఖర్చులు తగ్గించుకోవడం కోసమని బట్టీల యాజమాన్యం చవగ్గా లభించే బొగ్గు వినియోగాన్ని మొదలుపెట్టాయి. పెట్రల్ ఉత్పత్తులు తయారీలో వ్యర్థంగా వచ్చే బొగ్గును బట్టీలోల వాడుతున్నారు. జరియా బొగ్గును వాడాలనే ప్రభుత్వ సూచననూ పెడచెవిన పెడుతున్నారు. ఇదే కార్మికుల ప్రాణాలను తోడేస్తోంది. బట్టీల నుండి వచ్చే వాయువులను పీల్చుకునే కార్మికులు కొంతకాలనికి అస్వస్థతకు గురై మరణిస్తుండగా మరికొందరు పని సందర్భాల్లోనే మృత్యువాత పడుతున్నారు. అయితే ఇవేవీ బయటకు పొక్కకుండా యాజమాన్యం జాగ్రత్త పడుతోంది.

బట్టీపై చేత పని చేయాలంటే మండుతున్న బట్టీపై నుంచి సున్నపురాయిని సరిచేస్తూ ఉండాలి. ఆ సమయంలో వ్యర్థాలతో కూడిన విషవాయువు బట్టిపై చేత పని చేసే వ్యక్తికి నేరుగా తగులుతుంది. బట్టీ కింద రాయిని లాగే వారికీ ఈ విషవాయువులు ప్రభావం నేరుగా తగులుతుంది. రక్షణ పరికరాలేవీ ఉండవు. వీటి ప్రభావాన్ని తట్టుకోలేని వారు అప్పటికప్పుడే అస్వస్థతకు గురవుతారు. 10 నిముషాల విశ్రాంతి అనంతరం మళ్లీ పనిలో నిమగ్నమవుతారు. కొంతమంది వెంటనే కోలుకోలేకనో, ఒక వేళ కోలుకున్నా మళ్లీ పని చేసేటప్పుడు కొద్దిసేపటికో గుండెపోటుకు గురై మృత్యువాత పడతారు. ఇక్కడ పని చేసే వారిలో ఎక్కువ శాతం కార్మికుల వయస్సు 25-30 ఏళ్లలోపే ఉంటుంది. కుటుంబ అవసరాల కోసం ఈ పనికి అంగీకరించినా ఎక్కువ కాలం చేయలేక పనులు మానుకున్న వారు కోకొల్లలు. ఇంత జరుగుతున్నా కార్మిక శాఖకు మాత్రం ఇవేమీ పట్టడం లేదు. నెలకోసారైనా బట్టీలను తనిఖీ చేయాల్సి ఉన్నా ఏడాదిలో రెండుమూడు సార్లే తూతూ మంత్రంగా తనిఖీ చేసి సరిపెడుతున్నారు. మంగళవారం చంద్రపాలేనికి చెందిన కార్మికుడు పని చేస్తూ మృతి చెందినా కార్మిక శాఖ స్పందించకపోవడం ఆ శాఖ పని తీరుకు అద్దం పడుతోంది. దీనిపై వివరణ కోసం స్థానిక కార్మిక శాఖాధికారిని ఫోన్ ద్వారా సంప్రదించినా స్పందించలేదు.

తాగునీరూ ఉండదు..

బట్టీల్లో పని చేసే కార్మికుల నమోదు ఉండదు. ఆ ప్రాంతంలో తాగునీటి వసతైనా ఉండదు. భోజనశాలలు, మరుగుదొడ్లు, విశ్రాంతి గదులు సంగతంటే అత్యాసే. పొట్టకూటి కోసం బట్టీల్లో పనికి వస్తున్న వారి కుటుంబాలు చివరికి మృత్యువు పలకరింపుతో రోడ్డున పడుతున్నాయి. పని చేస్తూ విష వాయువుల వల్ల ఎవరైనా అనారోగ్యానికి గురైతే స్థానికంగా ఉండే ఆర్ఎంపి వద్ద రూ.70 ఇంజెక్షన్ అనేదాన్ని చేయిస్తారు. దానితో నయమైతే సరి లేకుంటే తర్వాత అనర్థాలకు బాధ్యత వహించేవారే లేరని కార్మికులు వాపోతున్నారు. గతంలో అనేకమంది ఇదేవిధంగా చనిపోయారని, ప్రమాదాల్లో గాయపడి వికలాంగులుగా మారిన వారూ ఉన్నాయని ఇక్కడి కార్మికులు చెబుతున్నారు. శ్వాసకోస సంబంధిత వ్యాధులతో ఎక్కువమంది బాధపడే ఈ ప్రాంతంలో ఉచిత వైద్యశిబిరాలను వైద్యారోగ్య శాఖ, లేదా యాజమాన్యం నిర్వహించిన దాఖలాలూ లేవు.

కండువాలే రక్షణగా..

పుల్లయ్య, బట్టీ కార్మికుడు



తెల్లవారుజామున 3 గంటలకు వచ్చి కాలుతున్న బట్టీ వద్ద పని చేస్తాం. ఆ సమయంలో బాగా వేడి వస్తుంటుంది. ఆ వేడికి ఒక్కోసారి చెప్పులు కూడా కాలిపోతుంటాయి. ఈ సమయంలో మాకు ఉండే రక్షణ మా కండువాలు మాత్రమే వాటినే ముఖానికి కట్టుకుని సున్నపు రాయిని బయటకు తీస్తాం. పని చేసేటప్పుడు ఒకరకమైన గ్యాస్ వచ్చి మైకం కమ్మినట్లు అనిపిస్తుంది. ఎలాగోలా తేరుకుని మళ్లీ పనిలో పడిపోతాం. మాకు రక్షణ కోసం బూట్లు, గ్లౌజులు, హెల్‌మెట్, మాస్కులు వంటివి సమకూర్చాలి.

రక్షణ కల్పించాలి.. పరిహారం ఇవ్వాలి..

టి.శ్రీనివాసరావు, సిఐటియు నాయకులు

బట్టీలో కార్మికులు ప్రమాదాలకు గురవకుండా రక్షణ పరికరాలను యాజమాన్యం అందించాలి. ప్రమాదాల బారిన పడిన కార్మికులకు వైద్య ఖర్చులను యాజమాన్యమే భరించడంతోపాటు కోలుకునే వరకూ భృతి అందించాలి. పని చేస్తూ చనిపోయిన కార్మికులకు రూ.10 లక్షల ఆర్థిక సాయం చేయాలి. ప్రభుత్వమూ ఎక్స్‌గ్రేషియో ప్రకటించాలి.

దిగిపోయిన ధర

(మొదటిపేజీ తరువాయి)



స్పెషల్ వెరైటీల్లో తేజ క్వింటాళ్ కనిష్ట ధర రూ.9 వేలు, గరిష్ట ధర రూ,20,300, బాడిగ రకం రూ.16 వేలు కనిష్టం, రూ.25 వేలు గరిష్టంగా ఉంది. అన్ సీజన్లో రికార్డు స్థాయిలో ధరలు పెరిగి సీజన్ ప్రారంభం కాగానే ధరలు తగ్గుతున్నాయి. అక్టోబరు చివరి వారంలో 355 రకం క్వింటాళ్ రూ.31 వేలు పలికింది. 5531 రకం రూ.30 వేలు, దేవనూరు డీలక్స్ రూ.29,500, 273 రకం రూ.29 వేలు, నంబర్-5 రకం రూ.29 వేలు, 334 సూపర్ వెరైటీ రూ.27,500, తేజ రకం రూ.23,700, ఆర్మూర్ రూ.23,500 ధరలు పలికాయి. గతేడాది సాగు చేసిన మిర్చిని కోల్డ్ స్టోరేజ్‌లలో దాచుకున్న రైతులు, వ్యాపారులు ఇటీవల బాగా లాభ పడ్డారు. అయితే అనూహ్యంగా రెండు నెలల నుండి విదేశాలకు ఎగుమతులు లేకపోవడం వల్ల ధరలు తగ్గుతున్నాయని చెబుతున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి త్వరలో ఆర్డర్లు వస్తాయని ఈ ధరల తగ్గుదల తాత్కాలికమేనని వ్యాపారులు చెబుతున్నారు. ప్రధానంగా తమిళనాడు, కేరళ తదితర రాష్ట్రాల నుంచి పౌరసరఫరాల శాఖ కార్పొరేషన్‌ల నుంచి ఆర్డర్లు కోసం వేచిచూస్తున్నామని మిర్చి వ్యాపారి పులగం సురేష్‌రెడ్డి తెలిపారు. రాయలసీమ నుంచి తొలి విడత కోతలు కోసిన సరుకు రావడం ప్రారంభమైందని, గుంటూరు, ప్రకాశం జిల్లాల నుంచి ఈనెల చివరి వారంలో వస్తాయని చెప్పారు.

తరలివచ్చిన బిసిలు

అధికార వైసీపీ చేపట్టిన జయహో బీసీ మహాసభ విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో బుధవారం జరిగింది. ఈ సభకు రాష్ట్ర నలుమూలల నుంచి బీసీలు తరలివచ్చారు. బీసీ నేతలంతా కలిసి జ్యోతిప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి ప్రారంభోపన్యాసం చేశారు. పార్టీ మినీప్లీనరీ తరహాలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ సభకు వస్తున్న ఆహ్వానితుల సంఖ్యకు అనుగుణంగా సభ ప్రాంగణంతో పాటు అల్పాహారం, భోజన, వసతి ఏర్పాట్లు చేశారు. వెనుకబడిన తరగతులకు చెందిన పంచాయతీ వార్డు మెంబర్, మున్సిపల్ వార్డు కౌన్సిలర్ నుంచి జిల్లా, రాష్ట్రస్థాయి ప్రజాప్రతినిధులతో పాటు, నామినేటెడ్ పదవుల్లో ఉన్న వారికి సైతం జయహో బీసీ మహాసభకు తరలివచ్చారు. మహాసభ కారణంగా విజయవాడ నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు విధించడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. **(ప్రజాశక్తి - విజయవాడ)**



సభకు హాజరైన బిసిలు, ప్రజాప్రతినిధులు ఇన్‌సెట్‌లో మాట్లాడుతున్న సిఎం జగన్

బిసిలకు వైసిపి చేసిందేమీలేదు

గుంటూరులో టిడిపి ర్యాలీ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

బిసిల అభివృద్ధిని అణిచివేస్తున్న వైసిపి ప్రభుత్వ ప్రజావ్యతిరేక పాలనకు నిరసనగా ఇదేం ఖర్మ మన బీసీలకి పేరుతో గుంటూరు నగరంపాలెం మూడు బొమ్మల సెంటర్ నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు టిడిపి బిసి సెల్ నాయకులు, కార్యకర్తలు బుధవారం సాయంత్రం ర్యాలీ నిర్వహించారు. జిల్లా టిడిపి అధ్యక్షులు తెనాలి శ్రావణ్ కుమార్, తూర్పు ఇంచార్జి నసీర్ అహ్మద్, నగర పార్టీ అధ్యక్షులు డేగల ప్రభాకర్ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ గారికి వినతిపత్రం అందించారు. జిల్లా టిడిపి అధ్యక్షులు తెనాలి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ బిసిలపై ఎనలేని ప్రేమాభిమానాలున్నట్టు, వారిని నమ్మించే ప్రయత్నం చేస్తున్న వైసిపి నాయకులకు బిసిలే తగిన బుద్ధి చెప్పారని అన్నారు. ఆ పార్టీకి చెందిన కొద్ది మంది కార్యకర్తలు తప్ప బిసిలు ఎవ్వరూ హాజరు కాలేదన్నారు. బిసిలను సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ప్రోత్సహించింది, అండగా నిలిచిందీ చంద్రబాబు నాయుడేనని తెలిపారు. సిఎం జగన్ మూడున్నరేళ్లలో బిసిలకు ఏంచేశారో చెప్పే ధైర్యం లేదన్నారు. రూ.34వేల కోట్ల బీసీ సబ్ ప్లాన్ నిధుల్ని దారి మళ్లించి బీసీలను నయవంచన చేశారని ఆరోపించారు. టిడిపి నాయకులు అడకా శ్రీనివాసరావు, ధూళిపాళ్ల ఏసుబాబు, బత్తిని శంకర్, యల్లావుల అశోక్ యాదవ్, వంగర ఏడుకొండలు, గట్టి శ్రీనివాస్, మల్లెల ఈశ్వరరావు, హుస్సేన్,మారాసు మురళి, సూరె శ్రీనివాస్, కొండెపి శేఖర్ బాబు, చల్లా ఆంజనేయప్రసాద్, తమటం రామకష్ణ, గుడిపల్లి వాణి, చిదర్ల మల్లిక పాల్గొన్నారు.



గుంటూరులో టిడిపి ర్యాలీ


తెనాలిలో ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొన్న మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ తదితరులు

ప్రజాశక్తి - తెనాలి రూరల్

వైసిపి పాలనలో సామాన్యులుగా ఎదుర్కొంటున్న సమస్యలు మీరే చెప్పండి అంటూ మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ప్రజలను అడిగారు. ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా బుధవారం రాత్రి ఆయన పట్టణంలోని 18వ వార్డులో పర్యటించారు. గత ప్రభుత్వంలో పరిస్థితులు, వైసీపీ అధికారంలోకి వచ్చాక ఎదురైన పరిస్థితులు ఎలా ఉన్నాయో ప్రజలే చెప్పాలంటూ వారిని కోరారు. వారి ఎదుర్కొంటున్న సమస్యలపై డిక్లరేషన్ వారితోనే పూర్తి చేయించారు. ఈ సందర్భంగా ఆలపాటి మాట్లాడుతూ ఏ వార్డులో చూసిన ప్రజలు ప్రభుత్వంపై తీవ్ర అసంతప్తితో ఉన్నారన్నారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసేందుకు టిడిపి ప్రజలకు అండగా నిలుస్తుంది అన్నారు. కార్యక్రమంలో మహమ్మద్ కుద్దూస్, టి. హరిప్రసాద్ ఉన్నారు.

చికిత్స పూర్తికాకుండానే రోగి డిశ్చార్జి?

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రిలో ఒక రోగికి చికిత్స పూర్తి కాకుండానే రోగిని బయటకు పంపిన ఘటన బుధవారం వెలుగు చూసింది. గుంటూరుకు చెందిన టి ప్రసాద్ గత నెల 29 వ తేదీన అనారోగ్యంతో జిజిహెచ్‌లో చేరారు. అతిగా మద్యం సేవించడం వల్ల వచ్చే లక్షణాలతో బాధ పడుతున్నట్లుగా వైద్యులు గుర్తించి చికిత్స చేశారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగి ఆకస్మాత్తుగా ఈ నెల నాలుగో తేదీన బయటకు పంపారు. ఈ అంశం సోషల్ మీడియాలో రావడంతో ఆస్పత్రి అధికారులు అప్రమత్తం అయ్యారు. తిరిగి గుంటూరు బ్రాడీపేటలో సంచరిస్తున్న రోగిని గుర్తించి 108 అంబులెన్సులో తీసుకు వచ్చారు. అయితే రోగి ప్రసాద్ స్వచ్ఛందంగా బయటకువెళ్లాడని, ఆస్పత్రి సిబ్బంది ఎవ్వరూ పంపలేదని సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి తెలిపారు. అతను ఎవరికి చెప్పకుండా వెళ్ళిపోయాడని రోగిని జిజిహెచ్ సిబ్బంది బయటకు వదిలి పెట్టారని చెప్పడం అవాస్తం అన్నారు. 102 వార్డు లోని సిబ్బంది అతను పారిపోయినట్లుగా నిర్ధారించారని తెలిపారు. ఆ తర్వాత 108 వాహనంలో బుధవారం జిజీహెచ్ కు రోగి ని తీసుకు వచ్చినట్టు తెలిపారు. రోగికి తిరిగి వైద్యం అందిస్తున్నామని అన్నారు.

మహారాజశ్రీ 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి :గుంటూరు
డి.ఐ.పి 79 /2022

బిట్వీన్:
కాంట్రకుంట నాగార్జున ... వాది
వర్సెస్
పేరం పృథ్వీరాజు మరియు 7దుగురిపై...ప్రతివాదులు

పై నెంబర్ దావాలో వాది అయిన కాంట్రకుంట నాగరాజు తనను దివాళాదారుడిగా ప్రకటించమని మహారాజశ్రీ 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి :గుంటూరు వారి కోర్టు లో 1.పేరం పృథ్వీరాజు, 2.షేక్ నాగూర్, 3.శనగపల్లి శివకామేశ్వరరావు, 4.మొగిలి భూలక్ష్మి, 5.గరిక రవి, 6.గరిక నిర్మల, 7.కుంభా రమాదేవి, 8.కుంభా ముక్కస్వామి లను రెస్పాండెంట్లు/ఋణదాతలుగా చూపించి పై పిటిషను దాఖలు చేసుకొనిఉన్నాడు. ఇంకనూ ఈ దావాలో ఎవరికైనా అక్షేపణలు ఉన్నఎడల ది. 20-12-2022వ తేదీన ఉదయము 10.30 గం॥లకు మహారాజశ్రీ 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి:గుంటూరు వారి ఎదుట స్వయముగాని లేదా మీ వకీలు ద్వారా కానీ హాజరుపడి మీ అక్షేపణలు తెలియపరచుకొనవలెను. లేని యెడల అక్షేపణలు లేవని భావించి వాది యెక్క అస్తులు దామాషాలో పంపిణీకి పై ప్రతివాదులు మాత్రమే అర్హులుగా భావించబడును. కావున పై విషయాలు శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము తెలియచేయటమైనది .
గుంటూరు ,
తేదీ :08-12-2022

ఇట్లు
శ్రీ దూళ్ళ శ్రీనివాసరావు,
అద్వకేటు,
జిల్లా కోర్టు ఎదురుగా , గుంటూరు
సెల్ నెం :7893201109



మిర్చి నిల్వలు

		బ్యాగులు
మిర్చి దిగుమతి	:	20,974
మిర్చి ఎగుమతి	:	20,595
మిర్చి నిల్వ	:	11,166

మిర్చి ధరలు

	రూపాయలలో
334	10,000 - 25,500
నెం.5	20,000- 21,000
273	12,000 - 26,000
341	10,500 - 27,000
4884	9500 - 21,000
సూపర్ 10	10,000- 23,000
	నాన్ ఎసి
తేజ	10,000- 21,000
బడిగి	13,000 - 24,000
తాలుకాయలు	5,000 - 13,000
	ఎసి (కామన్ వెరైటీ)
334	16,500 - 25,000
నెం.5	14,000 - 16,000
273	18,000-18000
341	13,500 - 16,600
4884	14000 - 14,500
తేజ	9,000 - 20,300
బడిగి	16,000 - 25,000
తాలుకాయలు	4,000 - 10,000

వృద్ధుని అనుమానాస్పద మృతి

ప్రజాశక్తి - రెంటచింతల : వృద్ధుడు అనుమానాస్పద రీతిలో మృతి చెందిన ఘటన మండల కేంద్రమైన రెంటచింతల సమీపంలో ఆలస్యంగా వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రెంటచింతల సమీపంలోని వివేక టెక్నో స్కూల్ వెనుక వైపు ఉన్న కోళ్ల ఫారం పక్కన ఉన్న ముళ్ళపొదల్లో 60 సంవత్సరాలు పైబడిన వ్యక్తి మృతదేహం పడి ఉంది. సమాచారం మేరకు పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. వ్యక్తి దాదాపు తొమ్మిది రోజులు క్రితమే మృతి చెందడంతో మృతదేహంలోని తల భాగం గుర్తు పట్టలేనంతగా మారిపోయిందని కేసు దర్యాప్తు చేస్తున్నామని పోలీసలు తెలిపారు.

ఆరుగురు జూదరుల అరెస్టు

రూ.14,670 స్వాధీనం

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

మంగళగిరి మండలం పెదవడ్లపూడి గ్రామంలో జూదమాడు తున్నారనే సమాచారంతో స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (ఎస్ఇబి) సిఐ మారయ్య బాబు ఆధ్వర్యంలో అర్ధరాత్రి దాడులు నిర్వహించారు. ఈ దాడులలోఆరుగురు పేకాట రాయుళ్ళని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.14,670ల నగదును స్వాధీనం చేసుకున్నారు. వారిని మంగళగిరి రూరల్ పోలీసులకి అప్ప గించారు. చట్ట విరుద్ధంగా చేసే పనులపై అనునిత్యం 24 గంటలు నిఘా ఉంటుందని సిఐ మారయ్య హెచ్చరిక జారీచేశారు. దాడులలో ఎస్సై మల్లిఖార్జున్, పిసిలు హానుమంతు,రమేష్, లతో పాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.



IN THE COURT OF THE HON'BLE DEPUTY RIGISTRAR OF CHITS. NARASARAOPET.
DISPUTE NO. 197/2021

M/S ESWAR CHIT FUNDS PVT LTD, NARASARAOPET. REP BY ITS MANAGER & FOREMAN. ...DISPUTANT.
V/S
Avula Venkata Reddy and other's ...Opponents

Opp.No.1
Avula Venkata Reddy S/o. Koti Reddy, D.no. 14-5 Near Old Pateswary Temple, Gurajala Town & Mandal, Palnadu.(D)
Opp.No.2 Kotturi Koteswara Rao S/o Rama Rao, Senior Assistant, O/o. Dist Tribal Welfare Officer, Near ZP Office, Nagarampalem, Guntur town&Dist.
Opp.No.4. Pasala Rayanna, S/o Kasparaju, Office Sub-Ordinate, Executive Engineer (PH) Division, Near District Court, GUNTUR.

పై నెంబర్ దావాలో మీరు ప్రతి వాదులై ఉన్నారు. కావున మీకు ఎన్ని మార్లు నోటీసులు కోర్టు ద్వారా మరియు రిజిస్టర్ పోస్టు ద్వారా పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు ఈ పేపర్ ప్రకటన ద్వారా నోటీసుకు ఉత్తర్వులు జారీ చేసినందున ది.19-12-2022 న స్వయంగా కానీ లేదా అడ్వకేట్ ద్వారా కానీ హాజరయ్యి మీకు గల అభ్యంతరములు తెలుపుకోనవలెను. లేనియెడల పై దావాను మీ పరోక్షమందు తీర్మానం చేయబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.
వాయిదా తేదీ. 19-12-2022
నరసరావుపేట.

ఇట్లు.
SK.HIMAMBI
ADVOCATE,
NARASARAOPET,
PALNADU(D)

IN THE COURT OF THE IV ADDL. DISTRICT JUDGE : GUNTUR
M.V.O.P. No. 665/2020

Between :
Shaik Rihana .... Petitioner
And
Shaik Sileman & Others.... Respondents
To,
2nd Respondent :
Sadineni Sreenivasa Rao, S/o Peddabbai, D.No. 19-15-173/2, 5th Line, Indira Priyadarsini Colony, MainRoad, Guntur - 522 003. Policy Holder of the
3rd Respondent : Bajaj Allianz General Insurence Co. Ltd., Rep. by its Divisional Manager, D.No. 6-9-10/a, First Floor, Shri Teja House above Syndicate Bank, 9/2, Arundal pet, Guntur.

Please take notice that the above mentioned petitioner filed the original petition for compensation for the injuries sustained by her in a motor vehicle accident and the same stands posted to 27-12-2022 at 10.30 a.m for your appearance. If you failed to attend before the Hon'ble court on the above said date, the matter will be decided in your absence as exparte.

K.Venkateswara Rao,
Advocate for Petitioner
D.No. 5-91-21, Parameswari Towers,
Flat No. T-2, 4th Line, Lakshmi Puram,
Guntur. Cell : 9885140700

Notice
IN THE COURT OF THE PRL.DIST.JUDGE::GUNTUR
I.A.No:476/2019 in A.S.No: /2019

Between:
Alla Venkata Reddy ...Petitioner/ Appellant
AND
Pandranki Sarojini ...Respondent
To,
Pandranki Sarojini, W/o.Rama Rao, R/o.Vinjampet, Abothulavari Street, Vijayawada.

పై నెంబరు I.A No:476/2019ని అప్పీలు దాఖలు చేయుటలో జరిగిన ఆలస్యమును క్షమించమని కోరుచూ దాఖలు చేసిన పిటీషన్ లో రెస్పాండెంట్ అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా నోటీసులు పంపించినను మీరు తీసుకోనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు Subsituted Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా, సదరు ఆర్డరు ప్రకారము మీరు ది:14-12-2022న ఉ.గం.10-30 ని.లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కానీ, మీ అడ్వకేటు ద్వారా గానీ హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలయును. లేనియెడల పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియపర్చడమైనది.
(శ్రీ కోర్టు వారి అనుమతితో)
వాయిదా తేది:14-12-2022

ఎ.ఆర్.శ్రీనివాస మూర్తి,
పిటీషనరు/అప్పీలెంట్ తరపు అడ్వకేట్,
గుంటూరు.

మహారాజశ్రీ విజయవాడ 12 వ అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి వారి కోర్టులో
M.V.O.P.No.284/2021

Between:
Kalluri Syamala And Other ...Petitioners
AND
1)Shaik Raheem ...R1
2)Karnati Rama Malleswara Rao ...R2
3)Go Digit General Insurance Co.Ltd ..R3
...Respondents

To
Shaik Raheem, S/o Amruddin, Muslim, Age 26 years, Car Driver, D.No.1-18-74, Barampeta, Narasaraopet, Guntur District ..R1

పై నంబరు పిటీషన్‌లో 1వ రెస్పాండెంట్ అయిన మీకు శ్రీకోర్టువారు ఎన్ని సమన్లు పంపినను, తీసుకొనక కాలయాపన చేస్తున్నందున, ఈ నోటీసు ద్వారా మీ యొక్క హాజరు నిమిత్తము శ్రీ కోర్టువారు 2-2-2023న కు వాయిదా వేసియున్నారు. కావున ది.2-2-2023న ఉదయం గం.10-30ని॥లకు పైకోర్టు వారి ఎదుట స్వయముగా గానీ, న్యాయవాది ద్వారా గానీ హాజరై, ఆక్షేపణలున్న యెడల తెలుపువలెను. లేనియెడల పిటీషన్ మీ పరోక్షమున తీర్మానింపబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

బి.సూర్య ప్రకాశరావు,
పిటీషనర్ తరపు న్యాయవాది,
విజయవాడ,సెల్.9849695243.



జిల్లా జట్లకు ఎంపికైన క్రీడాకారులు

సాఫ్ట్ టెన్నిస్ జిల్లా జట్లు ఎంపిక

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

గుంటూరు జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండంలోని నందిగామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాఫ్ట్ టెన్నిస్ అండర్-14, అండర్-17 బాల బాలికల జిల్లా జట్లు ఎంపికలు బుధవారం నిర్వహించారు. ఎంపికైన వారు ఈనెల 17, 18, 19 తేదీల్లో శ్రీకాకుళం జిల్లాలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని పల్నాడు జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి సి.హెచ్.కోటేశ్వరరావు తెలిపారు ఎంపికలను ఉమ్మడి గుంటూరు జిల్లా సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ కార్యదర్శి కె.జయరావు పిఇటిలు బి.అనిల్‌దత్త నాయక్, కె.శశికళ, ఎల్.పిచ్చయ్య పర్యవేక్షించారు. హెచ్ఎం టి.సోమనాథ్, బి.వెంకటేశ్వరరావు, జి.శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

అండర్ - 17 బాలుర జట్టు : బి.మధుకుమార్, వై.తేజిత్, వి.ఎస్.ఎస్.లలిత్, షేక్.అక్బర్ అహ్మద్, కె.హర్షవర్ధన్.

అండర్ - 17 బాలికల జట్టు : జె.లిల్లిరాణి, జె.సలోమి, కె.చంద్రిక, డి.జూరి, హెచ్.ఆనంద వర్షిత.

అండర్ - 14 బాలుర జట్టు: కె.నిహాల్, షేక్.ఆక్రన్ అహ్మద్, తోట బ్రెన్సిలిన్, పి.శౌరి కిరణ్.

అండర్-14 బాలికలు జట్టు : ఆర్.హాసిని, ఎం.సిరి, ఎం.హనీ, బి.భాగ్యలక్ష్మీ, జి.లిల్లీగ్రేస్



భవన నిర్మాణ కార్మికుని మృతికి సంతాపం

ప్రజాశక్తి-సత్తెనపల్లి

పట్టణానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు, పెయింటింగ్ సీనియర్ మేస్త్రి రెబ్బారపు జాంబయ్య (60) బుధవారం మృతి చెందారు. క్రిస్టియన్‌పేటకు చెందిన జాంబయ్య కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడు తున్నారు. ఆయన భౌతికకాయాన్ని ఏపీ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) పల్నాడు జిల్లా అధ్యక్షులు ఎ.ప్రసాద రావు, ఇతర కార్మికులు సందర్శించి నివాళులర్పించారు. జాంబయ్యకు ఇద్దరు కుమారులున్నారు. అంత్యక్రియలు గురువారం నిర్వహిస్తామని కుటుంబీకులు తెలిపారు.

జిల్లాస్థాయి కళా ఉత్సవాలకు 12 మంది ఎంపిక

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

జిల్లాస్థాయి కళా ఉత్సవాలకు 12 మంది కళాకారులు ఎంపికయ్యారు. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో కళా ఉత్సవాల్లో భాగంగా సత్తెనపల్లి డివిజన్ స్థాయి పోటీలు బుధవారం జరిగాయి. వివిధ మండలాల నుండి 52 మంది బాల కళాకారులు పాల్గొన్నారు. వివిధ విభాగాలకు చెందిన 12 మందిని జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక చేయడంతోపాటు బహుమతులు ప్రదానం చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన సత్తెనపల్లి ఉప విద్యాశాఖ అధికారి వి.వెంకటేశ్వరావు మాట్లాడుతూ డిసెంబర్ 12, 13 తేదీల్లో రాష్ట్రస్థాయి పోటీలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారి డాక్టర్ కె.ప్రసాద్, డివిజన్ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ బి.రంగరాజు, హెచ్ఎంలు ఎ.తిరుమలేష్, జి.విజయ కమల పాల్గొన్నారు.

బడికెళ్లి రాగానే మీరేం చేస్తారు..!

ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో పల్నాడు జిల్లా కలెక్టర్ మాటామంతి..

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

వ్యక్తి ఉన్నత స్థాయికి చేరడానికి చిన్ననాటి నుంచే పరిశుభ్రమైన అలవాట్లు, మంచి లక్షణాలు అవసరమని పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి అన్నారు. నకరికల్లు మండలం పమిడిపాడు గ్రామ సచివాలయాన్ని బుధవారం తనిఖీ చేసిన కలెక్టర్ బయట ఉన్న పాఠశాల విద్యార్థుల వద్దకు వెళ్లారు. కలెక్టర్ వచ్చారని తెలుసుకున్న మరికొంత మంది విద్యార్థులు ఎంతో ఆసక్తిగా అక్కడికొచ్చారు. వారిలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రతిరోజూ పాఠశాలకు వెళ్లి వచ్చిన తర్వాత ఏం చేస్తారనే విషయాలు అడిగారు. స్కూలు నుండి వచ్చిన తర్వాత తప్పని సరిగా కాళ్లు చేతులు శుభ్రం చేసుకోవాలని, యూనిఫాం తీసేసి సాధారణ దుస్తులు వేసుకోవాలని చెప్పారు. బయటకు వెళ్లాలంటే తల్లిదండ్రులకు తప్పకుండా చెప్పాలన్నారు. తొలుత సచివాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ సిబ్బంది డ్రెస్‌కోడ్ తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఎవరైనా క్షేత్రస్థాయి పనుల నిమిత్తం బయటకు వెళ్తే ఆ విషయాన్ని నోటీసు బోర్డులో ఉంచాలన్నారు. వివిధ పనుల నిమిత్తం వచ్చిన అర్జీదార్లతో కలెక్టర్ మాట్లాడి సిబ్బంది పని తీరుపై ఆరా తీశారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ శివశంకర్

బోగస్ కార్డులపై ఒప్పిచర్లలో విచారణ

ప్రజాశక్తి - కారెంపూడి



పొలాలను పరిశీలించి రైతులతో మాట్లాడుతున్న అధికారులు

మండలంలోని ఒప్పిచర్లలో బోగస్ కౌలురైతు గుర్తింపు కార్డులతో నిధులు కాజేశారని ఫిర్యాదు నేపథ్యంలో జిల్లా వ్యవసాయ అధికారి మురళి, పులిచింతల ప్రాజెక్టు డిప్యూటీ కలెక్టర్ వసంత్‌కుమార్‌ను విచారణాధికారులుగా జిల్లా కలెక్టర్ నియమించారు. ఈ నేపథ్యంలో వారు ఒప్పిచర్లను బుధవారం సందర్శించారు. గ్రామంలోని సచివాలయం-2లో రైతులతో మాట్లాడి వివరాలు సేకరించారు. వారి పొలాలను పరిశీలించారు. తమ పొలాల పేరుతో కొందరు నకిలీ గుర్తింపు కార్డులు పొందారని, రైతు భరోసా కూడా తీసుకున్నారని రైతులు తెలిపారు. అనంతరం మీడియాతో అధికారులు మాట్లాడుతూ గ్రామంలో 92 కార్డుల మంజూరు లక్ష్యం కాగా 55 మందికి అందించారని చెప్పారు. అయితే వీరిలో అర్హులెవరు? అనర్హులెవరనేది విచారణ చేసి కలెక్టర్‌కు నివేదిస్తామని చెప్పారు. విచారణలో తహశీల్దార్ శ్రీనివాస్ యాదవ్, మండల వ్యవసాయాధికారి బి.యలమందరెడ్డి పాల్గొన్నారు.



కూలీల సమస్యలపై వ్య.కా.స పోరాటం

రాష్ట్ర మహాసభ జయప్రదం కోసం జెండావిష్కరణ

ప్రజాశక్తి - క్రోసూరు

ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంలో ఈనెల 8, 9, 10 తేదీల్లో నిర్వహించే ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభను జయప్రదం కోసం మండల కేంద్రమైన క్రోసూరులోని ఎంపిడిఒ కార్యాలయం వద్ద ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వ్య.కా.స జెండాను బుధవారం ఆవిష్కరించారు. కౌలు రైతు సంఘం మండల కార్యదర్శి టి.హనుమంతరావు మాట్లాడుతూ వ్యవసాయ కూలీల సమస్యల పరిష్కారానికి వ్య.కా.స ఎన్నో పోరాటాలు చేసిందని చెప్పారు. యాంత్రీకరణ పెరుగుతున్న నేపథ్యంలో వ్యవసాయ కార్మికులకు పనులు తగ్గి ఆర్థికంగా ఇబ్బందులు తలెత్తుతున్నాయని, ఉపాధి హామీ చట్టాన్ని నీరుగార్చేందుకు కేంద్ర కుట్రలు పన్నుతోందని అన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వాలు తీసుకోవాల్సిన చర్యలు, అందుకు చేయాల్సిన పోరాటాలపై రాష్ట్ర మహాసభలో చర్చిస్తారని తెలిపారు. ఇదిలా ఉండగా ఉయ్యందన గ్రామంలో మహాసభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో ముస్తఫా, డి.ఇశ్రాయేలు, చిన్నతల్లి, సిహెచ్ ఎషయ్య, టి.ప్రకాశం పాల్గొన్నారు.

పర్యవేక్షణ లోపంపై పీడీ అసహనం

ప్రజాశక్తి-ఈపూరు



ప్రజావేదికలో వివరాలు అడుగుతున్న అధికారులు

ఉపాధి హామీ పనుల నిర్వహణలో ఫీల్డ్ అసిస్టెంట్లు నిర్లక్ష్యంగా ఉంటున్నారని పల్నాడు జిల్లా డ్వామా పీడీ జి.జోసెఫ్‌కుమార్ అసహనం వ్యక్తం చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద 13, 14వ సామాజిక తనిఖీ ప్రజావేదిక బుధవారం నిర్వహించారు. ఎస్ఆర్పి లక్ష్మణరావు మాట్లాడుతూ 2020-21, 2021-22 సంవత్సరాలకు సంబంధించి మండలంలోని 17 పంచాయతీల్లో రూ.17 కోట్ల ఒక లక్ష 86 వేలతో 1315 పనులకు చేసినట్లు తెలిపారు. పంచాయతీల వారీగా గుర్తించిన అంశాలను సామాజిక తనిఖీ బృందం వివరించింది. గ్రామ సభలకు స్వతంత్ర పరిశీలకులు హాజరు కాలేదని, జాబ్ కార్డుల అప్డేట్ ప్రక్రియ 2019 వరకే చేశారని, రికార్డులు నమోదు సరిగా లేదని, జగనన్న లే అవుట్‌లలో, గ్రామ అంతర్గత రోడ్ల వెంట నాటిన మొక్కలు అధిక శాతం చనిపోయాని తెలిపారు. చనిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలు నాటాలని బాధ్యులకు పీడీ సూచించారు. కొండ్రముట్లలో ఓ భవన నిర్మాణానికి 261 సిమెంటు బస్తాలను ప్రభుత్వం అందజేయగా క్షేత్రస్థాయిలో లేవని చెప్పడంతో వాటికి సంబంధించిన రూ.61 వేలను జమ చేశామని పంచాయతీరాజ్ ఏఈ ముత్తినేని శ్రీనివాసరావు రసీదులను అందజేశారు. పీడీ మాట్లాడుతూ ఉపాధి హామీ పనులపై అధికారుల పర్యవేక్షణ కొరవడిందని, ఫీల్డ్ అసిస్టెంట్లు బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించడం లేదని అసహనం వ్యక్తం చేశారు. పని పద్ధతులు మార్చుకోవాలన్నారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా విజిలెన్స్ అధికారి విజయలక్ష్మి, ఏపీడీ ఈవూరి బూసిరెడ్డి, అంబుడ్స్‌మన్ బాబురావు, ఎంపిడిఒ కె.ఉషాకిరణ్, ఎపిఒ లక్ష్మణ్ పాల్గొన్నారు.

వ్యవసాయాన్ని దెబ్బతీస్తున్న రియలెస్టేట్

నిబంధనలకు విరుద్ధంగా వెంచర్లపై వ్యవసాయ కార్మిక సంఘం ఆందోళన

ప్రజాశక్తి - నరసరావుపేట

పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట చుట్టు పక్కల,పల్నాడు జిల్లాలో పెద్ద ఎత్తున రియల్ ఎస్టేట్ వెంచర్లు వేసి, వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్చడాన్ని వ్యవసాయ కార్మిక సంఘం పల్నాడు జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు జిల్లా కమిటీ ఆమోదించిన తీర్మానాన్ని బుధవారం విలేకర్లకు సంఘం జిల్లా కార్యదర్శి ఎ.లక్ష్మీశ్వరరెడ్డి విడుదల చేశారు. ఇప్పటికే వ్యవసాయం గిట్టుబాటవ్వక రెండు లక్షల ఎకరాల భూమి పడావుగా మారిందని, మొత్తం సాగు భూమిలో ఇది 20 శాతం పైగా ఉందని పేర్కొన్నారు. ఇటీవల కాలంలో మరో 10 శాతం పైగా సాగు భూమిని జిల్లాలో రియల్ ఎస్టేట్ వెంచర్లు వేసి, వ్యవసాయేతర భూమిగా మార్పుచేసి పడావు పెడుతున్నారని పేర్కొన్నారు. వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్చే క్రమంలో పాటించాల్సిన నిబంధనలు పాటించకుండా, రియల్ ఎస్టేట్ వ్యాపారులు రూ.కోట్ల అక్రమ వ్యాపారం చేస్తున్నారని విమర్శించారు. వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్చడం వల్ల వ్యవసాయ కార్మికులకు పని దినాలు, ఉపాధి తగ్గిపోతున్నదని ఆందోళన వెలిబుచ్చారు. ఇటీవల వినుకొండ మండలం తిమ్మాయిపాలెం వద్ద భ్రమరా జీన్సిటీ ప్రైవేట్ లిమిటెడ్ 100 ఎకరాల వ్యవసాయ భూమిని అనుమతులకు విరుద్ధంగా వెంచర్ వేసిందని, ఇందులో అనేక అక్రమాలపై అధికారులు విచారణ చేస్తున్నారని గుర్తు చేశారు. నర్సరావుపేటను జిల్లా కేంద్రంగా ప్రకటించిన తర్వాత నరసరావుపేట చుట్టుపక్కల అన్ని మండలాల్లో అనుమతులు లేకుండా పెద్దఎత్తున వెంచర్లు వేస్తున్నారని తెలిపారు. ఇదే దందాగా మారిందని, పొలాలను ప్లాట్లుగా మార్చడం, ధరలను కృత్రిమంగా పెంచడం, వంటివాటికి పాల్పడుతున్నారని విమర్శించారు. భూమిని వ్యవసాయేతర అవసరాలకు అనివార్యమైతేగాని మార్చడానికి వీల్లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, రియల్ ఎస్టేట్ అక్రమార్కులపైనా చర్యలు తీసుకోవాలని కోరారు. లేకుంటే వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

చిన్న,సన్నకారు రైతులకు ఉదారంగా రుణాలు

- బ్యాంకర్ల సమావేశంలో జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు జిల్లా ప్రధానంగా వ్యవసాయ ఆధారితమైనందున చిన్న, సన్నకారు, కౌలు రైతులు అధికంగా ఉన్నారన్నారని, వారందరికి పంట రుణాలు ఉదారంగా అందించేందుకు బ్యాంకర్లు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం కలక్టరేట్‌లో 2022 మూడవ త్రైమాసిక డిసిసి, డిఎల్‌ఆర్‌సి బ్యాంకర్ల సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ అభివృద్ధి పథకాలపై బ్యాంకర్లకు కేటాయించిన లక్ష్యాలు, అందించిన రుణాలపై లీడ్ బ్యాంకు మేనేజర్ ఈదర రాంబాబు సమావేశంలో వివరించారు. ఈ ఏడాది వ్యవసాయ రుణాలు రూ. 11,095.97 లక్ష్యం కాగా సెప్టెంబర్ నాటికి రూ.5280.17 కోట్లు అందించి, 47.59 శాతం సాధించడం జరిగిందన్నారు. ప్రాధాన్యత రంగానికి సంబంధించి రూ.16,391.39 కోట్లు లక్ష్యం కాగా, సెప్టెంబర్ నాటికి రూ.9301.33 కోట్లు రుణాలు అందించి 56.75 శాతం సాధించడం జరిగిందన్నారు. ఈ ఏడాది రుణ ప్రణాళిక రూ.22,398.98 కోట్లు లక్ష్యం కాగా, సెప్టెంబర్ నాటికి రూ. 14,416.82 కోట్లు రుణాలు అందించి 64.36 శాతం సాధించడం జరిగిందని వివరించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈ విషయాన్ని దృష్టిలో వుంచుకొని జిల్లాలో ఇప్పటి వరకు 30 వేల మంది కౌలు రైతులకు సీసీఆర్సీ కార్డులు మంజూరు చేయగా, బ్యాంకర్లు 7630 మంది కౌలు రైతులకు రూ.40.85 కోట్లు మాత్రమే రుణాలు మంజూరు చేశారని, మిగిలిన కౌలు రైతులకు రుణాలు వెంటనే మంజూరుకు చర్యలు తీసుకోవాలని కోరారు. గృహ, విద్య రుణాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. సమావేశం అనంతరం నాబార్డు రూపొందించిన గుంటూరు జిల్లా ప్రొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ 2023-24 బుక్‌లెట్‌ను ఆవిష్కరించారు. సమావేశంలో యూనియన్ బ్యాంకు అఫ్ ఇండియా రీజనల్ హెడ్ కుందన్ లాల్, ఆర్‌బిఐ మేనేజర్ పి.యం. పూర్ణిమ, నాబార్డ్ ఏజియం కే.ఆర్.డి. కార్తీక్, ఎస్‌బిఐ రీజనల్ మేనేజర్ తారకేశ్వరరావు, సీజీజీబి ఛైర్మన్ కామేశ్వరరావు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



క్రెడిట్ ప్లాన్ బుక్‌లెట్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ వేణుగోపాలరెడ్డి, బ్యాంకు అధికారులు

ప్రభుత్వ కార్యక్రమాలపై కలెక్టర్ సమీక్ష

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో నవరత్నాలు పేదలందరికీ ఇళ్ళ నిర్మాణాలు వేగవతం చేసేందుకు ప్రత్యేక అధికారులు, హౌసింగ్ అధికారులు లే అవుట్లలో ఇళ్ళ నిర్మాణాలను నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ నుండి కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ రాజ కుమారితో కలిసి హౌసింగ్, ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణం, పాఠశాలల్లో నాడు-నేడు పనులు, ధాన్యం కొనుగోలు తదితర అంశాలపై సబ్ కలెక్టర్, ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్లు, స్పెషల్ ఆఫీసర్లు, తహశీల్దార్లు, ఎంపీడీవోలు, పంచాయితీ, హౌసింగ్, ఎంఈవోలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది ఇళ్ళ నిర్మాణాలకు సంబంధించి లబ్దిదారులతో మాట్లాడి, లబ్ధిదారులు ఇళ్ళ నిర్మాణాలు చేపట్టే విధంగా చూడాలన్నారు. పీయంఏవై గ్రామీణ పథకం క్రింద జిల్లాలో చేపడుతున్న 4600 ఇళ్ళను రిజిష్టర్ చేసి, జియోట్యాగింగ్ చేపట్టి గ్రౌడింగ్ చేయాలన్నారు. ధాన్య సేకరణకు గన్నీ బ్యాగులు సిద్దంగా ఉంచుకోవాలని, రవాణాకు ట్రాక్టర్లు సమకూర్చుకో వాలన్నారు. జగనన్న విద్యాకానుక ద్వారా ఇచ్చిన యూనిఫాం, షూ విద్యార్థులు తప్పకుండా ధరించేలా ఉపాధ్యాయులు, యంఇఓలు, స్పెషల్ ఆఫీసర్స్ విద్యార్దులు ప్రేరణ కలిగించాలన్నారు. సమావేశంలో జెసి రాజకుమారి ధాన్యం సేకరణపై మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం విక్రయంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఏర్పడినా నేరుగా కంట్రోల్ రూమ్ నెంబర్ 9491392717కు ఫిర్యాదు చేసి సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా గ్రామ, వార్డు సచివాలయాల అధికారి మోహన్ రావు, హౌసింగ్ పీడీ సాయినాథ కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

విఆర్‌ఎలకు రూ.26 వేలు వేతనం ఇవ్వాలి : సిఐటియు

ప్రజాశక్తి-గుంటూరు

పెరుగుతున్న ధరలకు అనుగుణంగా గ్రామ రెవెన్యూ సహాయకులు(విఆర్ఎ)కు కనీసం వేతనం రూ.26వేలు ఇవ్వాలని సిఐటియు జిల్లా కార్యదర్శి బి.లక్ష్మణరావు డిమాండ్ చేశారు. స్థానిక పాతగుంటూరు సిఐటియు కార్యాలయంలో నిర్వహించిన విఆర్ఎల జిల్లా విస్తృత సమావేశంలో లక్ష్మణరావు, పల్నాడు జిల్లా విఆర్ఎల సంఘం అధ్యక్షులు షేక్.బందగీసాహెబ్ మాట్లాడారు. ఈ ప్రభుత్వ హయాంలో వీఆర్ఏల సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన డిఏని రికవరీ పెట్టడం అన్యాయమని, తక్షణమే డి.ఎ రికవరీని ఆపివేయాలని డిమాండ్ చేశారు.అలాగే అర్హులైన వారికి ప్రమోషన్లు ఇవ్వాలని, నామినీలకు ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు. అనంతరం గుంటూరు జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు.యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు బి.లక్ష్మణరావు, జిల్లా అధ్యక్షులుగా వడ్డే బాజీబాబు, ప్రధాన కార్యదర్శిగా షేక్.నాగులమీరా, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కురగంటి.సంగయ్య, ఉపాధ్యక్షులు జాలా రాజేష్, కోశాధికారి పంతగాని జయపాల్‌ను ఎన్నికయ్యారు.



మాట్లాడుతున్న లక్ష్మణరావు

హ్యాపీ హాస్పిటల్, రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో

ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి - తెనాలి

పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యశాల హ్యాపి హాస్పిటల్, రెడ్ క్రాస్ తెనాలి యూనిట్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం రూరల్ గ్రామం అంగలకుదురు ముక్తి ట్రైబల్ పాఠశాలలో విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యశాల నుంచి ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ పవని ప్రియాంక, ఈఎన్టీ వైద్యులు డాక్టర్ అరుణ్ తేజ శిబిరంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. సిబ్బంది కి నూతన వస్త్రాలు బహూకరించారు. రెడ్ క్రాస్ సంస్థ కార్యదర్శి ఎం భానుమతి విద్యార్థులకు మాస్కులు పంపిణీ చేశారు. కార్యక్రమాన్ని పాఠశాల కరస్పాండెంట్ రెవరెండ్ ఫాదర్ జయపాల్, ప్రధానోపాధ్యాయులు ఆనందరాజు, ఉపాధ్యాయులు రవీంద్రబాబు, సుమలత, భార్గవి, ప్రభుదాస్, మౌనిక పాల్గొన్నారు.



విద్యార్థులకు మందులు పంపిణీలో డాక్టర్ పవని ప్రియాంక

ఉపాధ్యాయుల సమస్యలపై నిర్లక్ష్యం తగదు

- ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు

ఉద్యోగ, ఉపాధ్యాయుల పట్ల ప్రభుత్వ కక్ష సాధింపు చర్యలను మానుకోవాలని ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం ఎస్టియు రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా గుంటూరు కలెక్టరేట్ ఎదుట జరిగిన ధర్నాలో ఆయన పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షులు గేరా మోహనరావు అధ్యక్షతన జరిగిన ధర్నాలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ పిఆర్‌సి, డిఎ బకాయిలు, సరెండర్ లీవులు, ఎపిజిఎల్‌ఐ, పెన్షనరీ బెన్ఫిట్స్ వంటి బకాయిలు ఇవ్వటంలో ప్రభుత్వం నెలల తరబడి తాత్సారం చేస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ.1886 కోట్లు ఉద్యోగులకు బకాయిలు రావాల్సి ఉందన్నారు. ఐదు రాష్ట్రాల్లో సిపిఎస్ రద్దు చేసినప్పుడు హామీ ఇచ్చిన ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం ఎందుకు రద్దు చేయట్లేదని ప్రశ్నించారు. అన్ని స్కీములకు బటన్ నొక్కుతున్న సిఎం ఉద్యోగులకు సకాలంలో జీతాలు ఇవ్వలేకపోతున్నారని విమర్శించారు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించకపోగా కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారన్నారు. ఎస్‌టియు రాష్ట్ర పూర్వ అధ్యక్షులు సిహెచ్.జోసఫ్ సుధీర్ మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగుందని స్వయంగా సిఎం ప్రకటించినా నవంబర్ నెల జీతాలు 6వ తేదీ వచ్చినా ఉద్యోగుల ఖాతాల్లో జమ కాలేదన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చందా నరసింహారావు, ఎస్.రామచంద్రయ్య, ఇ.అంబరీష్యుడు, కాకుమాను జోజప్ప, వాసిమళ్ళ ప్రసాదరావు, సిహెచ్ ఉమా, తదితరులు పాల్గొన్నారు. ధర్నా అనంతరం డిఆర్‌ఒకు వినతిపత్రం ఇచ్చారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ నరసింహారెడ్డి



జంగారెడ్డిగూడెంలో నేటి నుండి వ్యకాస రాష్ట్ర మహాసభ

జయప్రదం చేయాలని ప్రచారం, జెండావిష్కరణలు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

డిసెంబర్ 8, 9, 10 తేదీలలో జంగారెడ్డిగూడెంలో జరుగు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం 29వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని, ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం తాడేపల్లి మండల కార్యదర్శి పల్లె కష్ణ అన్నారు. బుధవారం ఎంటీఎంసీ పరిధిలోని గుండిమెడ గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని విస్తత ప్రచారం చేపట్టారు. ముందుగా సంఘం జెండాను వ్యవసాయ కార్మిక సంఘం తాడేపల్లి మండల కార్యదర్శి బత్తుల సంసోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కష్ణ మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులకు ఇటీవల కాలంలో వ్యవసాయ పనులు తగ్గి పనులు లేకుండా పోయాయని అన్నారు. తాడేపల్లి మండలంలోని ప్రాతూరు, గుండె మెడ, చిరావూరు గ్రామాలలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను మున్సిపల్ కార్పొరేషన్ లో గ్రామాలు విలీనం పేరుతో వ్యవసాయ కార్మికులకు పనులు నిలిపేసారని విమర్శించారు. గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ పనులపై ఆధారపడి జీవిస్తున్న పేదలు సరైన పనులు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. వ్యవసాయ కార్మికులకు పనులు కల్పించే దిశగా ఉపాధి హామీ పథకాన్ని పునరుద్దించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో దోనేసు, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న జెవి రాఘవులు,చెంగయ్య తదితరులు

సిపిఎం అభిమాని కన్నుమూత

ప్రజాశక్తి - మంగళగిరి : మంగళగిరి పట్టణంలోని నాలుగో వార్డులో నివసిస్తున్న సిపిఎం అభిమాని,రాజధాని ఏరియా పారిశుకార్మిక సంఘం కార్యదర్శి ఆర్ వేణు కుమార్తె బి ఆదిశేషు (36) బుధవారం అనారోగ్యంతో కన్నుమూశారు. ఆదిశేషు భౌతికకాయానికి సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ ఎస్ చెంగయ్య, నాయకులు జేవి రాఘవులు, రాజధాని ఏరియా పారిశుధ్య కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు ఎం రవి, సిపిఎం మంగళగిరి పట్టణ కమిటీ కార్యదర్శి వై కమలాకర్, సిపిఎం రాజధాని కమిటీ నాయకులు ఎం భాగ్యరాజు, వి వెంకటేశ్వరరావు, షేక్ ఎర్ర పేరు, యువజన సంఘం నాయకులు ఎస్ గణేష్, నాలుగో వార్డ్ స్థానిక సిపిఎం నాయకులు ఈగ సాంబయ్య తదితరులు నివాళులర్పించారు. అనంతరం అంత్యక్రియలు నిర్వహించారు.

వర్సిటీలో క్యాంపస్ ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి - ఎఎన్‌యు : ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ ఎంటెక్ ఎంబీఏ విద్యార్థులకు క్యాంపస్ ఇంటర్వ్యూలు బుధవారం నిర్వహించారు. జస్విద్ క్రియో టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించగా 54 మంది విద్యార్థులు హాజరయ్యారు. సంస్థ ప్రతినిధి మహమ్మద్ జోషిఫ్ మాట్లాడుతూ ప్రతిభ కలిగిన వారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. మెకానికల్ విభాగ సమన్వయకర్త ఎం గోపికృష్ణ ప్రిన్సిపాల్ పి సిద్దయ్య, డీన్ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





పైలేరియా నిర్ధారణ పరీక్షలు

ప్రజాశక్తి - గురజాల

పల్నాడు జిల్లా వైద్యాధికారి శోభారాణి అదేశాల మేరకు ట్రాన్స్ మిషన్ అసెస్మెంట్ సర్వే భాగంగా బుధవారం స్థానిక వికాస్ స్కూల్‌లో ఒకటి, రెండు తరగతుల విద్యార్థులుకు పైలేరియా నిర్ధారణకు రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ అజయ్ మాట్లాడుతూ ఇంటి పరిసరాలలో దోమలను నివారించ గలిగితే పైలేరియా వ్యాధి బారిన పడకుండా ఉండవచ్చని అన్నారు. వికాస్ స్కూల్‌లో ముప్పై మంది విద్యార్థులకు పైలేరియా పరీక్షలు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా మలేరియా అధికారి కె.రత్నాకర్, సబ్ యూనిట్ మలేరియా అధికారి షేక్ గౌస్, పట్టణ ప్రాథమిక వైద్యులు డాక్టర్ అజయ్, మలేరియా సూపర్‌వైజర్ అంకమ్మరావు, ల్యాబ్ టెక్నిషియన్ హనుమంత రావు,హెల్త్ అసిస్టెంట్ మస్తాన్ వలి, ధర్మేంద్ర చారి, ఏఎన్ఎం లు, ఆశాకార్యాకర్తలు పాల్గొన్నారు.

2వ ప్రభుత్వ ఉద్యోగుల మహాసభ

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించబోయే 2వ కౌన్సిల్ మహాసభను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం తాలూకా పిడుగురాళ్ళ యూనిట్ అధ్యక్షులు అరుణ కోరారు. బుధవారం కార్యక్రమానికి సంబంధించి పట్టణంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రభుత్వ ఉద్యోగులతో వాల్‌పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ ఈ నెల 18న గుంటూరులోని జింకాన్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న 2వ కౌన్సిల్ మహా సభలో ప్రభుత్వ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని కార్య క్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

రోడ్డుపైనే లారీలు.. పొంచి ఉన్న ప్రమాదాలు

ప్రజాశక్తి- నాదెండ్ల



రోడ్డుపైనే లారీలను పార్కింగ్ చేస్తుండటతో ఆ మార్గంలో నడిచే వాహనాలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవు తున్నాయి. సాతులూరు నుండి తిమ్మాపురం జాతీయ రహదారిని కలుపుతూ 20 కిలోమీటర్ల దూరం నుండి నిత్యం పాఠశాల, కళాశాలల వాహనాలు స్పిన్నింగ్ మిల్లుల వాహనాలు ఆర్టిసి బస్సులు పాఠశాలకు వెళ్లే విద్యార్థుల సైకిళ్ల ఆటోలు రద్దీగా తిరిగే రహదారి వివరాల్లోకెళ్తే మండలంలోని సాతులూరు- చందవరం గ్రామాల మధ్య నూతనంగా నిర్మించిన రైస్ మిల్లులో వడన్లు స్టీమ్ చేసిన అనంతరం లారీల్లో లోడ్ చేసి పంపుతుంటారు. ఈ లారీలు దూర ప్రాంతాల నుంచి వస్తూ ఉంటాయి. అయితే, ఆ లారీలు లోడ్ చేసుకునే నిమిత్తం ఆ మిల్లులోనే పార్కింగ్ చేసుకోవాలి. కానీ, రోడ్డుపైనే వాటిని పార్కింగ్ చేస్తుం డటంతో రోడ్డుప్రమాదాలు జరుగుతున్నాయి. గత శనివారం రెండు వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో ఇద్దరికీ తీవ్ర గాయాలైన ఘటనే ఇందుకు ఉదాహరణ. సాయంత్రం వేళల్లో విద్యాసంస్థలకు చెందిన బస్సులు ఎక్కువ సంఖ్యలో రావడం, రోడ్డు పైనే లారీలు ఉండటం వల్ల ప్రమాదాలు జరగటానికి అవకాశం ఉందని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి లారీలను రోడ్డుపై నిలపకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



రీ సర్వేను పారదర్శకంగా నిర్వహించాలి

ప్రజాశక్తి-రొంపిచర్ల

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర భూరీ సర్వే ను పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ అన్నారు. మండలంలో రొంపిచర్ల, అన్నవరం రెవెన్యూ గ్రామాల్లో బుధవారం జరిగిన రీ సర్వేను జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ పరి శీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీ సర్వే జరిగేటప్పుడు వాస్తవంగా ఉన్న రైతులను గుర్తించి వారి పేర్లను నమోదు చేసుకోవాల న్నారు. మరణించిన పెద్దల పేరిట ఉన్న పొలా లను డెత్ సర్టిఫికెట్, ఫ్యామిలీ మెంబర్స్ సర్టిఫికె ట్లను పరిశీలించిన తర్వాత వారి వారసుల పేరిట పొలాలు పంపిణీ చేయాలని ఆదేశించారు. రీ సర్వే పూర్తి అయిన తర్వాత రైతులు అంగీకారంతో భూహక్కు పత్రాలను పంపిణీచేయటం జరుగు తుం దన్నారు. గ్రామాలలో జరుగుతున్న రీ సర్వేకు రైతులు సహకరించాలని కోరారు. ఈ కార్య క్రమంలో ఆర్డీఓ ఎం.శేషిరెడ్డి, తహశీల్దార్ జె.శ్రీని వాసరావు,మండల సర్వేయర్ జి.భాగ్యలక్ష్మి, ఆర్.ఐ సుబ్బారావు, విఆర్ఓలు పడాల సుబ్బారెడ్డి, కృష్ణ, సర్వే సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



బాలల హక్కులపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి- నాదెండ్ల

మానవ రవాణా, మాదక ద్రవ్యాలు నివారణ, బాలలహక్కులపై అవగాహన సదస్సు గణపవరంలోని కెల్లంపల్లి భద్రాచలం ఉన్నత పాఠశాలలో బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పల్నాడు జిల్లా నరసరావుపేట స్పెషల్ అడిషనల్ జ్యూడిషియల్ జడ్జి ఎస్ఎం సుభాని మాట్లాడుతూ అక్రమ రవాణా జరుగుతున్న తీరు, మాదక ద్రవ్యాలకు యువత బానిసలవుతున్న తీరుపై, బాలల హక్కులపై రాజ్యాంగం, ప్రభుత్వం కల్పిస్తున్న హక్కులపై అవగాహన కలిగించారు. ఇతర రాష్ట్రాల నుండి వేర్వేరు ప్రాంతాల నుండి గణపవరానికి వలస వస్తున్న కార్మికులు, మాదక ద్రవ్యాలు తీసుకొచ్చి వాటి వినియోగం పెంచుతున్నారని అన్నారు. అలాంటి వారి వల్ల ఎంతో ప్రమాదం ఉందని, అలాంటివి చాలా ప్రమాదకరమని, అటువంటివారు ఎవరైనా ఉన్నట్లయితే 100 సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, జంగు మహబూబ్ సుభాని, అల్లూరి రెడ్డి భాస్కర్, సమీర్, సిహెచ్ రాణి, రాధారెడ్డి పాల్గొన్నారు.

కౌన్సిల్ ఆమోదించి నిధులిస్తేనే

21, 22వ వార్డులకు సచివాలయం

ప్రజాశక్తి-సత్తెనపల్లి

మున్సిపల్ కౌన్సిల్ ఆమోదం పొంది, నిధులు మంజూరైన తర్వాత స్థానిక 21, 22వ వార్డులకు సంబంధించిన సచివాలయం నిర్మాణం చేపడతామని మున్సిపల్ టౌన్ ప్లానింగ్ సూపంర్‌వైజర్ రాఘవరావు తెలిపారు. 21వ వార్డులోని కబేళా స్థలంలో ఈ సచివాలయ నిర్మాణం చేపడతామన్నారు. ఆయా వార్డులకు సంబంధించిన సచివాలయం వాటికి దూరంగా నరస రావుపేట రోడ్డులోని 23వ వార్డులోని వెంకటపతి కాలనీలో కమ్యూనిటి బిల్డింగ్‌లో ఏర్పాటు చేశారు. దీంతో, 21,22 వార్డుల ప్రజలు తమ సమస్యలు చెప్పుకునేందుకు, పిటిషన్లు ఇచ్చేం దుకు సచివాలయానికి వెళ్లాలంటే చాలా దూరం వెళ్లాల్సి వస్తోంది. దీంతో, ఆయా వార్డుల ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. స్థానిక 21వ వార్డులోని కబేళా స్థలంలో 21, 22 వార్డు లకు సంబంధించిన సచివాలయం ఏర్పాటు చేయాలని సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గతంలో అనేక మార్లు మున్సిపల్ కమిషనర్ షమ్మీకు వినతిపత్రం ఇచ్చారు. అయినా సమస్య పరిష్కారం కాకపోవడంతో ఈ నెల 5న స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో జరిగిన స్పందన కార్య క్రమంలో జిల్లా కలెక్టర్ శివశంకర్‌కు సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో విషయం వివరించి వినతిపత్రం అందజేశారు. కలెక్టర్ ఈ వినతిపత్రాన్ని మున్సిపల్ కార్యాలయానికి పంపడంతో మున్సిపల్ అధికారులు స్పందించి సిపిఎం కమిటీ వారిని మున్సిపల్ కార్యాలయానికి బుధవారం పిలిపించారు. ఈ నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి ధరణికోట విమల, నాయకులు అవ్వారు ప్రసాదరావు, షేక్ సైదులు పాల్గొన్నారు.



సత్తెనపల్లి మున్సిపల్ కార్యాలయంలో సిపిఎం పట్టణ కమిటీ

వరిలో పంట కోత ప్రయోగం

ప్రజాశక్తి-ఈపూరు



మండలంలోని అగ్నిగుండాలలో ఎఎస్ఒ నాగశ్రీనివాసరావు ఆధ్వర్యంలో వ్యవసాయ సహాయకులు గ్రామానికి చెందిన మూలే విజయ భాస్కర్‌రెడ్డి వరి పొలంలో పంట కోత ప్రయోగం బుధవారం నిర్వ హించారు.ఈ ప్రయోగం ద్వారా ఎకరాకు 45 బస్తాల దిగుబడి రావచ్చని అంచనా వేశారు. కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారి పి.శ్రీరాములు,గ్రామ ఉద్యాన శాఖ సహాయకులు నాగరాజు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జనరల్ ఇన్సూరెన్స్ అధికారి వి.రాజ శేఖర్ పాల్గొన్నారు.

చదువుతోనే మంచి భవిష్యత్తు



ప్రజాశక్తి-ఈపూరు : చదువుతోనే మంచి భవిష్యత్తు ఉంటుందని జడ్పిటిసి తుర్లపాటి చౌడయ్య అన్నారు. మండల కేంద్రమైన ఈపూరు ఏపీ మోడల్ స్కూల్‌లో పదవ తరగతి విద్యార్థులకు విద్యా జ్యోతి స్టడీ మెటీరియల్ ను బుధవారం జడ్పిటిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్యాలను నిర్దేశిం చుకుని విద్యార్థులు చదవాలని, చదువుతో పేదరికాన్ని జయించవచ్చని అన్నారు. ప్రిన్సిపాల్ నిరంజన్, పిఎంసి చైర్మన్ కె.పున్నయ్య, ఉపాధ్యాయులు శ్రీనివాస రావు,మహేష్ రెడ్డి, గ్రామ స్తులు కె.మహేష్ బాబు, శాఖమూరి బుచ్చయ్య పాల్గొన్నారు .

ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం వెంటనే చేపట్టాలి

ప్రజాశక్తి - నరసరావుపేట

కడప ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం వెంటనే చేపట్టాలని భారత కమ్యూనిస్టు పార్టీ చేపట్టిన మలిదశ పోరాట పాదయాత్రను జయప్రదం చేయాలని సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ పిలుపు నిచ్చారు. స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయంలో బుధవారం కడప ఉక్కు ఫ్యాక్టరీ పోరాట పాదయాత్ర వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో మంది విద్యార్థుల బలిదానంతో, లెఫ్ట్ పార్టీల ఎమ్మెల్యేల పదవీ త్యాగంతో సాధించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమను పోస్కో కంపెనీకి బిజెపి ప్రభుత్వం అమ్మకానికి పెడితే, రాష్ట్ర ముఖ్యమంత్రి కానీ, వైసిపికి చెందిన ఎమ్మెల్యేలు, ఎంపిలు నోరు మెదపలేదని విమర్శించారు. సిపిఐ ఆధ్వర్యంలో ఈ నెల 9 నుండి 13 వరకు ఉక్కు పరిశ్రమ కోసం కడపలో జరిగే పోరాట పాదయాత్రకు రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు, యువకులతో పాటు అన్ని వర్గాల ప్రజలు మద్దతు తెలపాలని కోరారు. కార్య క్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ షేక్ సుభాని, సిపిఐ పట్టణ కార్యదర్శి వైదన వెంకట్, సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, సురేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సిపిఐ నాయకులు

'బీసీలకు ఇదేం ఖర్మ' పేరుతో ర్యాలీ

ప్రజాశక్తి - నరసరావుపేట

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి బిసిలకు ప్రాధాన్యత ఇచ్చి, వారికి రాజకీయంగా ఆర్థికంగా గుర్తింపు తెచ్చిన పార్టీ టిడిపి అని నియోజకవర్గ బాధ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. 'జయహో బిసి' పేరుతో వైసిపి చేపట్టిన మహాసభకు వ్యతిరేకంగా బీసీలకు 'ఇదేం ఖర్మ' అంటూ పట్టణంలోని జ్యోతిరావు పూలే విగ్రహానికి నివాళులర్పించి అక్కడి నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వ హించారు.

అనంతరం జిల్లా రెవిన్యూ అధికారి వినాయకంకు వినతిపత్రం అందజేశారు. నాయకులు జి.నాగేశ్వరరావు, వి.నాగేశ్వరరావు, ఎం.గంగాధర్, బి. సుబ్బారావు, జి.రామకృష్ణ, ఎన్.వెంకటేశ్వర్లు, మున్నన్ షరీఫ్, రాంబాబు, టి.అప్పారావు, ప్రసన్నాంజనేయులు పాల్గొన్నారు.

నిర్వీర్యమవుతున్న సంక్షేమ వసతిగృహాలు

- మెనూ అమలుకు హుకుం మాత్రమే
- 2018 నాటి ధరలే..పెంపులేదు
- వసతి గృహ సంక్షేమాధికారులు సతమతం
- గణనీయంగా తగ్గిన విద్యార్థుల ప్రవేశాలు

ప్రజాశక్తి-తెనాలి

'సంక్షేమం, అభివృద్ధి' అంటూ ప్రభుత్వం ఊదర గొడుతున్నా సంక్షేమ వసతి గృహాలు మాత్రం నిర్వీర్యమౌతున్నాయి. వసతి గృహ విద్యార్థుల సంక్షేమంపై ప్రభుత్వం మాటలకే పరిమితమౌతోంది. ప్రభుత్వం ప్రతిపాదించిన మెనూకు తగిన రీతిలో నిధుల కేటాయింపుల్లేవు. అధికారుల హడావుడికి హడలెత్తిపోతున్న వసతి గృహ సంక్షేమాధికారులు సతమతమౌపోతున్నారు. ప్రభుత్వ ప్రోత్సాహం కరువై, విద్యార్థుల ప్రవేశాలు కూడా గణనీయంగా తగ్గిపోతున్నాయి. మొత్తం మీద పేద విద్యార్థుల విద్యోన్నతికి విఘాతం కలిగిస్తున్న సంక్షేమ వసతిగృహాల తీరుతెన్నులు ఇలా ఉన్నాయి. సంక్షేమ వసతి గృహాల పరిస్థితి నానాటికీ దిగజారిపోతోంది. విద్యార్థులు సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. వసతిగృహాల నిర్వహణలో ప్రభుత్వంలో చిత్తశుద్ధి లేకపోవటమే దీనికి ప్రధాన కారణంగా చెప్పవచ్చు. ఎందుకంటే, 2018 అంటే దాదాపు ఐదేళ్ళ క్రితం విద్యార్థుల మెస్ చార్జీలకు చెల్లిస్తున్న రేట్లే ఇప్పటికీ అమలౌతున్నాయి. ఐదేళ్ళ క్రితం నాటికి, ప్రసుత్త పరిస్థితులకు పోల్చితే అధికారులు, ఉద్యోగుల వేతనాలు పెరిగాయి. కూలీ రేట్లు పెరిగాయి. నిత్యావసరాల ధరలు రెండింతలు పెరిగాయంటే అతిశయోక్తి కాదేమో. కాని విద్యార్థులు మెస్ చార్జీలు ఏమాత్రం పెరగలేదు. కేటాయింపులు పెంచకుండా మెనూలో ప్రతి ఏడాది మార్పులు చేస్తూ, అమలు చేయాల్సిందేనంటూ వార్డెన్లపై ఒత్తిడి తేవడం ప్రభుత్వానికి పరిపాటిగా మారింది. దీంతో ప్రభుత్వం సిఫారసు చేసిన మెనూ అమలు చేయడం వసతి గృహ సంక్షేమాధికారులకు తలకు మించిన భారంగా పరిణమించింది. ప్రతి నెలా నిర్వహణ ఖర్చుల్లో ఎంతో కొంత వార్డెన్లపై పడుతూనే ఉన్నాయన్న విమర్శలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి

మెస్ ఛార్జీలు పెంచాలి...



ఎం.కిరణ్, జిల్లా కార్యదర్శి, ఎస్ఎఫ్ఐ

సంక్షేమ వసతిగృహాల్లో వసతులు సరిలేవు. దీని ఫలితంగానే విద్యార్థుల సంఖ్య తగ్గుతోంది. 2018 నాటి మెస్ చార్జీలనే చెల్లిస్తున్నారు. ఐదేళ్ళ కాలంలో పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలి. వసతి గృహాలను నాడు-నేడు పథకంలో అభివృద్ధి చేయాలి. శాశ్వత భవనాలు నిర్మించాలి. గతంలో విద్యార్థులకు నోట్‌బుక్స్ ఇచ్చే వారు. వాటిని పునరుద్ధరించాలి. మెనూ పూర్తిగా మార్చాలి, సన్న బియ్యం పంపిణీ చేయాలి. వసతిగృహాల్లో సమస్యలను ప్రభుత్వం పూర్తిగా పరిష్కరిస్తేనే విద్యార్థుల సంఖ్య పెరుగుతుంది. పలు దఫా లుగా ఆందోళనలు చేస్తూనే ఉన్నాం. అయినా ప్రభుత్వంలో ఏ మాత్రం స్పందన లేదు.

గణనీయంగా తగ్గుతున్న ప్రవేశాలు

వసతిగృహాల్లో ప్రవేశాలు ఘనంగా ఉండేవి, ఎస్సీ, ఎస్టీ, బీసి ప్రీమెట్రిక్ హాస్టల్స్‌లో మూడు నుంచి పదోతరగతి వరకూ, కళాశాల వసతిగృహాల్లో ఇంటర్ నుంచి డిగ్రీ, పిజి, పాలిటెక్నిక్, ఐటిఐ, లా, ఫార్మసి తదితర కోర్సుల విద్యార్థులు చేరేందుకు వీలుంది. అయితే, ప్రస్తుతం వసతి గృహాల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గింది. అసలు విద్యార్థులే లేకుండా పేరుకు మాత్రమే వసతి గృహం ఉన్న పరిస్థితులూ ఉన్నాయి. ఉదాహరణకు తెనాలి పరిధిలో మొత్తం 11 బిసి వసతిగృహాలుంటే వాటిలో ఆరు ప్రీమెట్రిక్, ఐదు కళాశాల వసతి గృహాలు ఉన్నాయి. మొత్తం 11 వసతిగృహాల్లో 331 మంది విద్యార్థులే ఉన్నారు. ముఖ్యంగా చేబ్రోలు, రెడ్డిపాలెం బిసి బాలుర వసతి గృహంలో విద్యార్థుల సంఖ్య జీరో. అలాగే, పొన్నూరు బిసి కళాశాల బాలుర వసతి గృహంలో ఎనిమిది మంది విద్యార్థులు ఉన్నారంటే పరిస్థితి ఎంత దయనీయంగా ఉందో అర్ధం చేసుకోవచ్చు.

ప్రభుత్వం ప్రతిపాదించిన మెనూ...

2018లో కళాశాల వసతి గృహ విద్యార్థులకు ప్రతిపాదించిన మెనూను పరిశీలిద్దాం. సోమవారం నుంచి శనివారం వరకు ఉదయం పాలు, ప్రతిరోజు గుడ్డు, వేరుశనగ చిక్కి, ఆదివారం మధ్యాహ్న భోజనంలో చికెన్, మిగిలిన రోజుల్లో ఒక కూర, ఇగురు, సాంబారు, పెరుగు. సాయంత్రం బెల్లంతో రాగిజావ, రాత్రి భోజనంలో మంగళవారం రాత్రి చికెన్ కర్రీ, మిగిలిన రోజుల్లో కూర, పప్పు, మజ్జిగ, అరటి పండు మెనూగా ఉంది. ప్రస్తుతం అంటే 2021-22లో ప్రతిపాదించిన మెనూ పరిశీలిస్తే ప్రతిరోజు ఉదయం పాలతో రాగిజావ, టిఫిన్ ఇడ్లీ, కిచిడి, పులిహోర, జీరా రైస్, గోధుమరవ్వ, టమోటా రైస్, పెసరపప్పు పులగం. వీటిలో రోజుకో రకం అల్పాహారాన్ని చట్నీ, సాంబార్, వెజ్‌కర్రీ వంటి ఏదో ఒకదానితో అందించాలి. మధ్యాహ్నం బోజనం విషయానికి వస్తే ఆదివారం చికెన్‌తో బిర్యాని, గోంగూర, పెరుగు చట్నీ, మిగిలిన రోజుల్లో అన్నంతో పాటు పప్పు ఆకుకూర, లేదా ఏదైనా వెజిటెబుల్ కర్రీ, సాయంత్రం ఐదు గంటలకు వేరుశనగ చిక్కి, రాత్రి భోజనంలో కూర, మజ్జిగ, సాంబారు, వారంలో రెండు రోజులు గుడ్డు అందించాలి. ప్రీమెట్రిక్ హాస్టల్స్‌లో కూడా స్వల్ప మార్పులతో ఇదే మెనూ అందించాల్సి ఉంది. మెనూను ఘనంగా రూపొందించిన అధికారులు వాటికి చెల్లింపులు మాత్రం పాతవే అమలు చేస్తున్నారు. ప్రీమెట్రిక్ విద్యార్థులకు 3 నుంచి ఐదు తరగతుల వరకూ నెలకు రూ. 1000, ఐదు నుంచి పదో తరగతి విద్యార్థులకు రూ. 1250, కళాశాల విద్యార్థులకు నెలకు రూ.1400 చొప్పున చెల్లిస్తున్నారు. అయితే, ఈ ధరలు 2018లో ప్రభుత్వం నిర్ణయించినవి. ప్రస్తుతం నిత్యావసరాల ధరలు గణనీయంగా పెరిగిన నేపథ్యంలో కేటాయింపులు పెంచాల్సి ఉన్నా, ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోవడం లేదు.



దుగ్గిరాల వసతిగృహాన్ని పరిశీలిస్తున్న ఎస్ఎఫ్ఐ బృందం

సరుకు రకం	2018	2022	వ్యత్యాసం
పసుసు (కిలోల్లో)	రూ.100	250	150
చికెన్	రూ.120	200-240	120
గ్యాస్‌సిలిండర్	రూ.781	970	200
కారం	రూ.120	220	100
చింతపండు	రూ.100	180	80
పామాయిల్	రూ.69	145	76
మినపప్పు	రూ.54	120	66
కందిపప్పు	రూ.54	110	58
పల్లీలు	రూ.70	120	50
ఉల్లిపాయలు	రూ.16	40	24
రాగిపిండి	రూ.30	50	20
కూరగాయలు	రూ.20	40(సరాసరి)	20
పాలు	రూ.40	65	25

ధరల వ్యత్యాసాన్ని పరిశీలిస్తే...

నిత్యావసరాలతో పాటు కూరగాయల ధరలు గణనీయంగా పెరిగాయి. ముఖ్యంగా పప్పు దినుసులు, వంట నూనెలు, వంట నూనెలు, వంట గ్యాస్, కూరగాయలు దాదాపు రెండింతలయ్యాయి.



సందర్శకులకు అసౌకర్యం కలగకూడదు

ప్రజాశక్తి-మంగళగిరి

శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో వచ్చే ఏడాది జనవరి రెండో తేదీన ముక్కోటి ఏకాదశి ఉత్సవం జరగనుంది. ఈ నేపథ్యంలో బుధవారం దేవస్థానం దిగువ సన్నిధిలో ఏకాదశి ఉత్సవంపై సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి తహశీల్దార్ జివి రాంప్రసాద్ అధ్యక్ష వహించారు. సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆళ్ల రామకష్ణారెడ్డి మాట్లాడుతూ ఏకాదశి ఉత్సవం సందర్భంగా దేవస్థానానికి వచ్చే యాత్రి కులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. పూజ ద్రవ్యాలను అధికధరలకు విక్రయించకుండా అధికారులు చర్యలు తీసు కోవాలని చెప్పారు. ఉత్సవం జరిగే రోజున కార్పొరేషన్ పరిధిలో మద్యం విక్రయాలను పూర్తిగా నిలిపేయాలని ఎక్సైజ్ అధికారులను కోరారు.అనంతరం ఏకాదశి ఉత్సవానికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను, ఆహ్వానపత్రికను ఆవిష్కరించారు. సమావేశంలో ఆలయ ఈవో ఎ.రామకోటిరెడ్డి, కార్పొరేషన్ కమిషనర్ యు.శారదాదేవి తదితరులు పాల్గొన్నారు.



జర్నలిస్టుల సేవలు వెలకట్టలేనివి

ప్రజాశక్తి-తెనాలి

సమాజ శ్రేయస్సుకోరి నిబద్ధతతో పని చేసే జర్నలిస్టుల సేవలు వెలకట్టలేనివని ప్రవాస భారతీయులు అమిరినేని ప్రసాద్ అన్నారు. స్థానిక సరళా నగర్‌లో ఏపి వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ డివిజన్ కమిటీ సమావేశం అధ్యక్షులు మంచికలపూడి రవి కుమార్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రసాద్ మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా జర్నలిస్టులు పనిచేస్తున్నారన్నారు. అనంతరం ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు కనపర్తి రత్నాకర్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ తరపున ప్రసాద్‌ను సత్కరించారు.

'నా నావలో' వీడియో ఆల్బబ్ పోస్టర్ ఆవిష్కరణ

ఈ నెల 12 నుంచి షూటింగ్ ప్రారంభం కానున్న నేపథ్యంలో 'నా నావలో' వీడియో ఆల్బమ్ పోస్టర్‌ను అమిరినేని ప్రసాద్ ఆవిష్కరించారు. దర్శకులు కనపర్తి రత్నాకర్ మాట్లాడుతూ తన స్వీయ దర్శకత్వంలో జోవెన్‌ఫిల్మ్ కార్పోరేషన్ నిర్మాణ సారధ్యంలో ఆల్బమ్ రూపుదిద్దుకుంటోందన్నారు. గతంలో నీల కోటేశ్వరరావు నిర్మాతగా, హృదయతార వీడియో ఆల్బమ్‌ను రూపొందించామని, క్రిస్మస్ సంర్భంగా 'నా నావలో ' వీడియో ఆల్బమ్ చిత్రీకరణ జరుగుతున్నట్లు చెప్పారు.

ఫైలేరియా నిర్ధారణకు సర్వే

ప్రజాశక్తి-మంగళగిరి: ఫైలేరియా బారినపడ్డ చిన్నారులను గుర్తించేందుకు షరాఫ్ బజార్‌లోని చైతన్య స్కూల్‌లో ఆరు నుండి ఏడేళ్ల లోపు పిల్లలకు బుధవారం ఫైలేరియా నిర్ధారణ పరీక్షలను నిర్వహించారు **ఫిరంగిపురం:** బేతపూడిలోని చైతన్యనగర్ కాలనీ ఎంపిపి స్కూల్‌లో సత్తెనపల్లి సబ్ యూనిట్ పరిధిలోని నుదురుపాడు పిహెచ్‌సి నుండి డాక్టర్లు, సత్తెనపల్లి సబ్ యూనిట్ అధికారి సిహెచ్ ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఒకటి రెండు తరగతుల పిల్లలకు పరీక్షలు చేశారు. గుంటూరు జిల్లా మలేరియా అధికారి టిఎంకె డాక్టర్ సుబ్బరాయణం వైద్య సిబ్బందికి పలు సూచనలు తెలిపారు.



రంగస్థల కళాకారుడు శ్రీనివాస్‌కు సత్కారం

ప్రజాశక్తి -తెనాలి రూరల్

శకపురుషుని శత జయంతి మహోత్సవాల్లో భాగంగా స్థానిక పెమ్మసాని థియే టర్‌లో ఏడాది పాటు జరగనున్న ఉచిత సినిమా ప్రదర్శనలలో భాగంగా ఎన్టీఆర్ నటించిన చిత్రం 'చెరపకురా చెడేవు' బుధవారం ప్రద ర్శిం చారు. కార్యక్రమంలో భాగంగా ప్రముఖ పౌరాణిక, రంగస్థల సీనియర్ కళాకారులు విష్ణుమొలకల శ్రీనివాస్ ను పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు వి.శివశంకర్, షేక్ మౌలాలి, బి.అమర్నాథ్, షేక్ రియాజ్, బి.మహేంద్ర కుమార్ సత్కరించారు.

29న రెడ్‌క్రాస్ సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి - మంగళగిరి

ఈ నెల 29న ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ మంగళగిరి సబ్‌బ్రాంచ్ సర్వసభ్య సమావేశం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ట్రెజరర్, సెక్రెటరీ షేక్ సలార్ బుధవారం తెలిపారు. సాయంత్రం నాలుగు గంటకు నిర్వహించే ఈ సమావేశానికి సబ్ బ్రాంచ్ గౌరవాధ్యక్షులు తహశీల్దార్ రాంప్రసాద్ అధ్యక్షత వహిస్తారని చెప్పారు. 2021-22 వార్షిక నివేదిక, 2022-23, 2023-24 ప్రణాళికపై చర్చించనున్నట్లు తెలిపారు. మంగళగిరి సబ్ బ్రాంచ్ ఆవిర్భావం అనంతరం నిర్వహిస్తున్న తొలి సమావేశానికి సభ్యులంతా హాజరుకావాలని కోరారు.

అంజుమన్ కమిటీ ఆర్థిక సాయం

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

పొన్నూరు పట్టణంలో బుధవారం అం జుమన్ కార్యాలయంలో పేద ముస్లిం పిల్ల ల వివాహానికి అంజుమన్ కమిటీ ఆర్థిక సహా యం అందించింది. నాలుగో వార్డుకు చెందిన కరీముల్లా (ఫ్రూట్ బండి) కుమార్తె వివాహానికి 10, 000,షేక్ జరీనా (హోటల్లో వర్కర్) కుమార్తె వివాహానికి రూ.10,000 అంజుమన్ ఏ ఇస్లామియా వెల్ఫేర్ సొసైటీ తరపు నుండి కమిటీ సభ్యులు ఆర్థిక సహాయం అందిం చారు. షేక్ కరిముల్లా కూతురి వివాహానికి ఎంఎం యూత్ తరపున రూ.5,000, అంజుమన్ వైస్ ప్రెసిడెంట్ మొల్ల నసరుద్దీన్ తరపున ఒక డ్రెస్సింగ్ టేబుల్ అందజేశారు.

విద్యార్థుల భవిష్యత్తు కోసమే 'విద్యాజ్యోతి'

ప్రజాశక్తి - ఫిరంగిపురం

విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విద్యాశాఖ అభివృద్ధికి వేలాది కోట్లు ఖర్చు చేసి ఎనలేని కృషి చేస్తున్నారని ఫిరంగిపురం జడ్పిటిసి దాసరి కత్తి రేణమ్మ కొనియాడారు. పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు బేతపూడి జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం సమకూర్చిన విద్యాజ్యోతి పుస్తకాలను బుధవారం పంపిణీ చేశారు.

9న పిసిసి అధ్యక్షులుగా రుద్రరాజు ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి - ఫిరంగిపురం: ఈ నెల 9న ఎపి పిసిసి చీఫ్‌గా గిడుగు రుద్రరాజు ప్రమాణస్వీకారం చేయనున్న నేపథ్యంలో పార్టీ శ్రేణులు, అభిమానులు తరలిరావాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం పాల్ విజయకుమార్ కోరారు. విజయవాడలో ఈ కార్యక్రమం జరగనున్నట్లు తెలిపారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ లుగా షేక్ మస్తాన్ వలి, జంగా గౌతం, సుంకర పద్మ శ్రీ, పోచారెడ్డి రాకేష్ రెడ్డిలు కూడా ప్రమాణ స్వీకారం చేయనున్నట్టు చెప్పారు. **తెనాలి:** ఎపి పిసిసి చీఫ్‌గా కాంగ్రెస్ పార్టీ అధి ష్టానం గిడుగు రుద్ర రాజును నియమించడంపై తెనాలి నియోజకవర్గ అధ్యక్షులు డాక్టర్ చందు సాంబశివుడు హర్షం వ్యక్తం చేశారు. స్థానిక మారిస్‌పేటలోని పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

షాట్‌పుట్‌లో భాష్యం విద్యార్థిని ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు


నాగదుర్గను అభినందిస్తున్న భాష్యం రామకృష్ణ

భాష్యం బ్లూమ్స్ విద్యార్థులు చదువుల్లోనే కాకుండా క్రీడల్లో సైతం తమ ప్రతిభ చాటుతున్నారని భాష్యం విద్యా సంస్థల ఛైర్మన్ భాష్యం రామకృష్ణ అన్నారు. రంగారెడ్డి జిల్లా అమ్మపల్లి, షంషాబాద్‌లో ఓయాసిస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో నవంబర్ 30 నుండి డిసెంబర్ 2వ తేదీ వరకూ జరిగిన సిబిఎస్‌ఈ క్లస్టర్ 7వ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీలలో తమ విద్యార్థిని పాల్గొని అత్యుత్తమ ప్రతిభ చూపిందన్నారు. గుంటూరు భాష్యం బ్లూమ్స్ వైశ్యాబ్యాంక్ కాలనీలో 10వ తరగతి చదువుతున్న దేవరాల నాగదుర్గ అండర్ 17 షాట్‌పుట్ విభాగంలో ద్వితీయ స్థానంతో వెండిపతకం సాధించి జాతీయ పోటీలకు ఎంపికైందన్నారు.ఈ సందర్భంగా నాగదుర్గకు అభినందనలు తెలియజేస్తూ మున్ముందు మరెన్నో పతకాలు సాధించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు.

క్రీడల్లో సెయింట్ ఆన్స్ విద్యార్థినుల ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు


విద్యార్థినులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ తదితరులు

స్థానిక లాం చలపతి ఫార్మసీ కాలేజిలో జరిగిన నాగార్జునా యూనివర్సిటీ అంతరకళాశాల చదరంగం పోటీలలో గోరంట్ల సెయింట్ ఆన్స్ మహిళా కళాశాల విద్యార్థినులు తృతీయ బహుమతి సాధించారని ప్రిన్సిపాల్ డాక్టర్ పి.ఫాతిమా రాణి తెలిపారు. ఈ పోటీలలో పి.శ్రీలక్ష్మి అలాగే సిఎం కప్ అంతర్జాతీయ కరాటే అసిసోసి యేషన్ స్థానిక ఎన్‌టిఆర్ స్టేడియంలో నిర్వహించిన పోటీలలో సెయింట్ ఆన్స్ మహిళా కళాశాల విద్యార్థినులు టిఎస్ రూతు సోఫియా స్వర్ణపతకాన్ని, కె.శిరీష రజత పతకాన్ని సాధించారన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఫాతిమారాణి, ఫిజికల్ డైరెక్టర్లు జి.బాలశౌరెడ్డి, కె.సుస్మిత, కరాటే మాస్టర్ కె.సురేష్ గెలుపొందిన విద్యార్థినులను అభినందించారు.

సాదియాకు ఎమ్మెల్యే ఆర్కే సన్మానం

ప్రజాశక్తి - మంగళగిరి



గత నెల 24వ తేదీ నుండి ఈ నెల నాలుగో తేదీ వరకు న్యూజిలాండ్‌లో జరిగిన కామన్వెల్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో మంగళగిరి చెందిన షేక్ సాదియా ఆల్మాస్ పోటీల్లో పాల్గొని నాలుగు స్వర్ణ పథకాలను సాధించింది. ఈ సందర్భంగా బుధవారం ఎమ్మెల్యే ఆర్కే తన కార్యాలయంలో సాదియాను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ కార్యదర్శి జి పుల్లేశ్వరరావు, కోచ్ షేక్ సంధాని, పట్నానికి చెందిన పలువురు పాల్గొన్నారు.


ఎఇఒ లక్ష్మీనారాయణను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

ఎంఇఒ లక్ష్మీనారాయణకు డాక్టరేట్

ప్రజాశక్తి - తెనాలి

మండల విద్యాశాఖాధికారి మేకల లక్ష్మీనారాయణ అచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ అందుకున్నారు. ఉపాధ్యాయుల బోధన నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు వత్యంతర శిక్షణలు అవసరం అనే విషయంపై పరిశోధనా పత్రాలను ఆయన సమర్పించారు. డాక్టర్ ఇందిరా ప్రియదర్శిని పర్యవేక్షణలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీకి సమర్పించిన పరిశోధనా పత్రాలకు గాను యూనివర్సిటీ డాక్టరేట్ ప్రధానం చేసిందని బుధవారం తన కార్యాలయంలో లక్ష్మీనారాయణ వెల్లడించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని పలువురు ఉపాధ్యాయులు, మండల వనరుల కేంద్రం సిబ్బంది ఆయనను అభినందించి ఘనంగా సత్కరించారు.

వికలాంగుల అభ్యున్నతికి

నెలలో ఒక రోజు

ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవంలో పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా


నృత్య ప్రదర్శనలో వికలాంగురాలు

వికలాంగులను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే క్రమంలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించడానికి ప్రణాళికతో ముందుకు వెళతున్నామని పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి పేర్కొన్నారు. బుధవారం ప్రపంచ విభిన్న ప్రతిభా వంతుల దినోత్సవ వేడుకలు నరసరావు పేట పట్టణం లోని డిఎస్‌ఎ స్టేడియంలో వైభవంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర విభిన్న ప్రతిభా వంతులు, వయో వద్దులు అభివృద్ధి సంస్థ చైర్ పర్సన్ ముంతాజ్ పఠాన్, జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా, జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలనతో కార్య క్రమాన్ని అతిథులు ప్రారంభించి


ట్రై సైకిళ్లు పంపిణీలో కలెక్టర్

చిన్నారుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. ఈ సందర్భంగా జరిగిన క్రీడా పోటీలను తిలకించిన కలెక్టర్ వారితో కలిసి త్రోబాల్ విసిరి అందరిలో సంతోషం నింపారు. పలువురు వికలాంగులకు ట్రై సైకిల్స్, చేతి కర్రలు, ల్యాప్‌టాప్‌లను పంపిణీ చేశారు. గౌరవ అతిథిగా హాజరైన రాష్ట్ర విభిన్న ప్రతిభా వంతుల మరియు వయోవృద్ధులు సహాయ సంస్థ చైర్ పర్సన్ ముంతాజ్ పఠాన్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విభిన్న ప్రతిభా వంతులను అన్ని విధాలుగా అభివద్ధి చేస్తున్నారని కొనియాడారు. ఎక్కడా అవినీతికి తావు లేకుండా నేరుగా దివ్యాంగులకు సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. జడ్‌పి చైర్‌పర్సన్ మాట్లాడుతూ జిల్లా పరిషత్తు ఆవరణలో కూడా ప్రభుత్వ ఆదేశాల మేరకు వికలాంగులకు అవకాశాలను కల్పిస్తామని చెప్పారు. జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి మాట్లాడుతు ఇటీవల దాచేపల్లి మండలంలో జరిగిన వికలాంగుల దినోత్సవ వేడుకల్లో పలువురు విన్నపం మేరకు ఇంటి నివేశన స్థలాలు, ఆధార్ కార్డు నమోదు కేంద్రాలు, సదరమ్ క్యాపులు ఏర్పాటు చేస్తామన్నారు. నెలలో ఒక రోజు వికలాంగుల కోసం పనిచేస్తామన్నారు. అంతకు ముందు దివ్యాంగులు మార్చ్ ఫాస్ట్ నిర్వహించారు. వీరితో జిల్లా కలెక్టర్ భాగస్వామ్యం అయ్యి జెండా ఊపి క్రీడలను ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా అసిస్టెంట్ డైరక్టర్ సువార్త, జిల్లా అధికారులు, ఎన్‌జిఒ ప్రతినిధులు పాల్గొన్నారు.

సైనికుల త్యాగాలు వెలకట్టలేనివి

సాయుధ దళ పతాక దినోత్సవంలో గుంటూరు జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి



సైనికుల కుటుంబ సభ్యులకు ఇంటి పట్టా అందచేస్తున్న కలెక్టర్, జెసి తదితరులు

ప్రజాశక్తి-గుంటూరు: దేశం కోసం ప్రాణాలు పణంగా పెట్టి పనిచేస్తున్న త్రివిధ దళాల సైనికుల త్యాగాలు మరువ లేనివని జిల్లా కలెక్టర్ జి.వేణు గోపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక జిల్లా సైనిక సంక్షేమ కార్యాలయం ఆవరణలో జరిగిన సాయుధ దళాల పతాక దినోత్సవంలో జిల్లా సైనికబోర్డు చైర్మన్, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, సంయుక్త కలెక్టర్ రాజకుమారితో కలిసి పాల్గొన్నారు. తొలుత కలెక్టర్, సంయుక్త కలెక్టర్ వార్ మెమోరియల్ స్థూపం వద్ద పూల గుచ్చాలు వుంచి శ్రద్ధాంజలి ఘటించారు. జాతీయ జెండా ఎగురవేసి గౌరవ వందనం చేశారు. ఆనంతరం మాజీ సైనికులు, వారి కుటుంబ సభ్యులతో ఏర్పాటు చేసిన సభలో కలెక్టర్ మాట్లాడతూ సైనికుల త్యాగాలను కొనియాడారు. జిల్లాలో పని చేస్తున్న ఉద్యోగులు తమకు తోచిన విధంగా సైనిక కుటుంబాల సంక్షేమం కోసం విరాళాలు అందివ్వాలని పిలుపునిచ్చారు. కలెక్టర్ తన వంతుగా రూ.10వేలు అందించారు. అనంతరం 23 మందికి ఇంటి పట్టాలను అందివ్వడం జరిగిందన్నారు. సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ కుటుంబాన్ని వదిలి దేశ రక్షణ కోసం విధులు నిర్వర్తించిన సైనికులను సేవలు వెలకట్టలేనివని అన్నారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ గ్రూప్ హెడ్ క్వార్టర్ కామాండెంట్ కల్నల్ జయకుమార్, రిటైర్డ్ జిల్లా సైనిక వెల్ఫేర్ అధికారి మేజర్ వి.ఆర్.కే.చారి మాట్లాడుతూ దేశ రక్షణ కోసం ప్రాణ త్యాగాలు చేసిన వీర సైనికుల కుటుంబ సభ్యుల సంక్షేమం కోసం సాయుధ దళాల పతాక దినోత్సవం జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. యువత దాదాపు 15 సంవత్సరాలు సైనికులుగా విధులు నిర్వర్తించి పదవీ విరమణ పొందిన వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తే బాగుంటుందని అన్నారు. జిల్లా సైనిక సంక్షేమ అధికారి ఆర్.గుణశీల, డిప్యూటీ కలెక్టర్లు సాయిశ్రీ, మోవిడి వాణి, డిఆర్‌ఓ కె.చంద్రశేఖరరావు పాల్గొన్నారు.

11న జెవివి జిల్లా సైన్స్ సంబరాలు

ప్రజాశక్తి-గుంటూరు : విద్యార్థుల్లో సృజనాత్మకత వెలికి తీయటానికి, శాస్త్రీయ ధృక్పదం పెంపొందించటానికి జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో డిసెంబర్ 11వ తేదీన జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు గుంటూరు నగరంలోని నవీన విద్యా సంస్థల్లో నిర్వహిస్తున్నట్లు జెవివి జిల్లా గౌరవాధ్యక్షులు, ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు తెలిపారు. మంగళవారం సైన్స్ సంబరాల కరపత్రాలను లక్ష్మణరావు ఆవిష్కరించారు. దీనిలో జిల్లాలోని అన్ని మండలాల నుండి ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల నుండి మండల స్థాయిలో ప్రథమ స్థానం పొందిన విద్యార్థులు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చలపతి విద్యా సంస్థల ఛైర్మన్ వై.వి.ఆంజనేయులు పాల్గొంటారన్నారు. కరపత్రాల ఆవిష్కరణలో జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి బి.ప్రసాద్, ఉపాధ్యక్షులు జి.వెంకటేశ్వరరావు, టి.జాన్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.


కరపత్రాలు ఆవిష్కరిస్తున్న కెఎస్ లక్ష్మణరావు, తదితరులు



భూ రీసర్వేను పరిశీలించిన కలెక్టర్

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లాలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న శాశ్వత భూహక్కు, భూ రక్ష పథకం ద్వారా జరుగుతున్న రీ సర్వే కార్యక్రమాన్ని పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి ఆయా శాఖాధికారులను ఆదేశించారు. బుధవారం మధ్యాహ్నం నకరికల్లు మండలం చీమలమర్రి గ్రామ పంట పొలాలలో కొనసాగుతున్న రీ సర్వే కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అక్కడ రైతులు, సర్వే నిర్వహిస్తున్న సిబ్బందితో మాట్లాడారు. కార్యక్రమంలో నకరేకల్ తాహశీల్దార్ సురేష్, సర్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.